بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
Qadian

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **9**
సంచిక : **29**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**18 జులై 2024 క్రీ, శ. - 18 వఫా 1403 హి, శ.**
**11 మెహర్రం 1446 హి,ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ اللّٰہَ لَا یُغَیِّرُ مَا بِقَوۡمٍ
حَتّٰی یُغَیِّرُوۡا مَا بِاَنۡفُسِہِمۡ ؕ
وَاِذَاۤ اَرَادَ اللّٰہُ بِقَوۡمٍ سُوۡٓءًا فَلَا مَرَدَّ
لَہٗ ۚ وَمَا لَہُمۡ مِّنۡ دُوۡنِہٖ مِنۡ وَّالٍ ⑫

**అనువాదం:** తమ స్థితి గతులను స్వయముగా తమ ఆత్మలలో నున్న దానిని మార్చునంత వరకు అల్లాహ్ నిశ్చయముగా ఏ జాతి పరిస్థితిని మార్చడు. ఒక జాతి దురాంతమును అల్లాహ్ నిర్ణయించినచో ఏ రూపములో కూడ దానిని తప్పించుట సాధ్యము కాదు. అతడు తప్ప ఎవరు వారికి సహాయపడువాడు లేదు.

**( రాద్: 12)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## ఒంటె భాగ్యంలో ఉన్నటు వంటి మరియు ప్రదర్శించునటు వంటి నాయకత్వం పట్ల విధేయత ప్రామాణికం ఎంతో ఆమోధయోగ్యమైనదని తెలుస్తుంది.

### ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.

ఇలా తెలిపారు: ఖుర్ఆన్ షరీఫ్‌లో పేర్కొనబడిన ఈ సూక్తి **అఫలా యన్‌జురూన ఇలల్ ఇబిలి కైఫా ఖులిఖత్** (ఘాషియా: 18) ప్రవక్తుత్వం మరియు నాయకత్వం (ఇమామత్ ) నకు చెందిన సమస్యలన్నింటికి పరిష్కారం చూపించుటకు చాలా సహాయకంగా నిలుస్తుంది. ఒంటెకు అరబి బాషలో వెయ్యికి పైగా పేర్లు ఉన్నాయి. అన్ని పేర్లు ఉన్నా కూడ ఇక్కడ ఇబిలి అనే పేరునే తీసుకోవడం జరిగింది. ఇందులోని ఆంతర్యం ఏమిటి?. ఇలల్ జమల్ అనే పేరును కూడ తీసుకోవచ్చును కదా?.

వాస్తవాన్ని చూసినచో మనకు తెలియునదేమనగా, జమల్ అనే పదంను ఒంటరి ఒంటె కోసం ఉపయోగించడం జరుగుతుంది. కాని ఇబిల్ అనే పదాన్ని అనేక ఒంటెల కోసం ఉచ్ఛరించడం జరుగుతుంది. ఇక్కడ అల్లాహ్ తాలా సామాజిక దృక్పథంను మరియు సామూహికతను గూర్చి ప్రస్తావించే ఉద్దేశాన్ని కల్గియున్నందున, ఒంటరి ఒంటె కోసం ఉచ్ఛరించబడే జమల్ అనే పదం అంతగా ప్రయోజనంను చేకూర్చదని తెలిసి ఇబిల్ అనే పదాన్ని ఉచ్ఛరించుటకు ఇష్టపడ్డాడు. ఒంటెలలో ఒకటి మరొకటిని అనుసరించే, ఒకటి మరొకదాని పట్ల విధేయతను చూపే సామర్థ్యం ఉంటుది. అందుకే ఒంటెలు పొడువాటి వరుస లో ప్రయాణించడంను మరియు ఒకదాని వెనకాల మరొకటిగా ఒక ప్రత్యేకమైన క్రమంలో, వేగంగా నడవడంను మనం చూస్తుంటాము. అంతకన్న ముఖ్యమైన విషయమేమనగా, అన్నిటి కంటే ముందు ఉండి, ఒంటెలకు నాయకత్వం వహించే మరియు మార్గదర్శకం చేసే ఒంటె చాలా అనుభవజ్ఞురాలై, దారి పట్ల పూర్తి అవగాహన కల్గినదై ఉంటుంది. అందువలనే మిగిలిన ఒంటె లన్నియు ఒకదాని వెనకాల మరొకటిగా సమాంతర వేగంతో నడుస్తుంటాయి. ఇతర జంతువుల వలే (ఉదా॥ గుర్రములు మొ॥) ప్రక్క ప్రక్కనే, గుంపు గుంపులుగా నడువాలనే ఆలోచన, బుద్ది ఒంటెలకు ఉండదు. ఈ విధముగా చూసినచో ఒంటె భాగ్యంలో ఉన్నటు వంటి మరియు ప్రదర్శించునటు వంటి నాయకత్వం పట్ల విధేయత ప్రామాణికం ఎంతో ఆమోధయోగ్యమైనదని తెలుస్తుంది. అందుకే అల్లాహ్ తాలా **అఫలా యన్‌జురూన ఇలల్ ఇబిలి** అని ఉచ్ఛరించి ఏక క్రమంలో ప్రయాణించే ఒంటెల సామూహిక స్థితి వైపు సూచన చేశాడు. అదే విధముగా సామాజికత మరియు సామూహికతల స్థితులను సుస్థిరంగా కొనసాగించడం కోసం ఒక నాయకుని (ఇమాం) అవసరం తప్పనిసరి అని కూడ తెలిపాడు.

మరల గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఈ ఏక క్రమ వరుసను ఒంటెలు కేవలం ప్రయాణ సమయంలో మాత్రమే పాటిస్తాయి. కావున ఈ ప్రాపంచిక ప్రయాణంను పూర్తి చేయడం కోసం కూడ ఒక నాయకుడు (ఇమాం) నియమించబడనంత వరకు మానవుడు పదే పదే దారి తప్పుచూ నాశనమైపోగలడనే తత్వం, మరియు ఒంటెలు చాలా సహనంతో, చాలా సుదూర ప్రాంతాల వరకు ప్రయాణించగలిగినందున వీటి ద్వారా సహనం మరియు ఓర్పుకు చెందిన గుణపాఠంలు కూడ మనకు లభిస్తాయి.
**(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 18, ప్రచురణ ఖాదియాన్ 2018)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2597) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అజద్ తెగకు చెందిన ఇబ్నేఉత్బియ్య అనే వ్యక్తిని జకాత్ వసూలు చేయడం కోసం సేవకుడిగా నియమించారు. అతడు (తన పని నుండి) తిరిగి వచ్చిన తరువాత “ ఇది జకాత్ సంపద, ఇది నాకు లభించిన బహుమానం ” అని తెలిపాడు. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. అలాగైనచో మరి అతడు తన తండ్రి ఇంటిలో గాని, తల్లి ఇంటిలో గాని కూర్చొని ఉండవచ్చును కదా!. అప్పుడు అతనికి బహుమానం లభిస్తుందా? లేదా? అనేది తెలిసేది. ఎవరి అరచేతిలో నా ప్రాణాలున్నాయెూ అట్టి దైవంపై ప్రమాణం చేసి చెబుతున్నాను. మీలో ఎవరైతే (ఈ జకాత్ సంపద నుండి) కొద్దిగా తీసుకున్నను అతడు ప్రళయ దినమున తన మెడపై అట్టి సంపదను మోస్తూ (అల్లాహ్ ముందుకు) వచ్చును. ఒకవేళ వారు తీసుకున్నది ఒంటె లేక ఆవు లేక మేక అయినచో అవి అరుస్తూ వస్తుంటాయి. ఆ తరువాత హుజూర్ (స) తమ చేతులను చాలా పైకి ఎత్తారు. ఈ క్రమంలో మాకు హుజూర్ (స) సంక కనిపించసాగింది. హుజూర్ (స) ఇలా దుఆ చేశారు. ఓ నా అల్లాహ్! నేను నీ ఆదేశాన్ని చేరవేసినానా?. ఓ నా అల్లాహ్! నేను నీ ఆదేశాన్ని చేరవేసినానా?. హుజూర్ (స) ఈ పదాన్ని మూడుసార్లు ఉచ్ఛరించారు.

(బుఖారి కితాబుల్ హిబా)

## నిష్టాపరత మరియు దైవభీతిని దృష్టి యందుంచు కోనంత వరకు హజ్ కూడ ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు.

***(గత సంచికత తరువాత)***

చాలా మంది హజ్ యాత్ర చేయాలనే ఆకాంక్షను కల్గియుంటారు. కాని సమయానికి అట్టి ఆకాంక్షను నెరవేర్చరు. అలా వారు చాలా పెద్ద పుణ్యకార్యమును చేయునట్టి భాగ్యమును కోల్పోతారు. కావున అల్లాహ్ తాలా ఎవరికైతే సామర్థ్యమును అనుగ్రహించాడో వారందరు బైతుల్లాహ్ యొక్క హజ్ యాత్రను పూర్తి చేయుటకు ప్రయత్నించగలరు. కాని నిష్టాపరత మరియు దైవభీతిని దృష్టి యందుంచు కోనంత వరకు హజ్ కూడ ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. నేను హజ్ యాత్రకు వెళ్ళినప్పుడు సూరత్ ప్రాంతానికి చెందిన ఒక యువ వ్యాపార వేత్తను నేను చూశాను. అతడు మనా వైపు వెళుతున్నాడు. ఆ క్రమంలో అతడు అల్లాహ్‌ను స్మరించుకొను టకు బదులుగా ప్రేమ పూర్వకమైన అశ్లీల కవితలను చదువుతూ వెళ్ళుచున్నాడు. నేను తిరుగు ప్రయాణం చేస్తున్నప్పుడు అనుకోకుండా నేను ప్రయాణిస్తున్న ఓడలోనే అతడు కూడ తిరుగు ప్రయాణం చేయసాగాడు. ఒకరోజు అవకాశాన్ని చూసుకొని నేను అతనిని నీవు ఏ లక్ష్యంతో హజ్ చేయడానికి వచ్చావు?, నీవు మనా వైపు వెళ్ళుచున్నప్పుడు అల్లాహ్‌ను స్మరించు కోవడం నేను చూడలేదు కదా? అని అడిగాను. అందుకు అతడు ఇలా సమాధానం ఇచ్చాడు. మా ప్రాంతంలో ప్రజలు హాజిల దుకాణం నుండే ఎక్కువ సామాగ్రిని కొనుగోలు చేస్తుంటారు. మా దుకాణంనకు ఎదురుగానే మరొక వ్యక్తి దుకాణం ఉన్నది. అతడు హజ్ యాత్ర చేశాడు. ఆపై తన దుకాణం బోర్డుపై హాజి అనే పేరును వ్రాయించాడు. ఫలితముగా మా కొనుగోలు దారులు కూడ అతని దుకాణం వద్దకే వెళ్ళడం ప్రారంభించారు. ఆ స్థితిని చూసి నా తండ్రి నీవు కూడ హజ్ చేసి రమ్ము. నీ పేరు ముందు కూడ హాజి అనే బోర్డు పెట్టవచ్చును అని అన్నాడు. ఇప్పుడు చెప్పండి అతని హజ్ యాత్ర అతనికి పుణ్యమును చేకూర్చిందా?. పుణ్యవమును చేకూర్చు విషయంను ప్రక్కకు పెట్టినచో ఖచ్చితముగా అతని పాపమునకు కారణమై ఉండవచ్చును. ప్రతి పుణ్య కార్యమును మరియు ప్రతి సాధారణ పనిని చేసే ముందు మానవుడు అల్లాహ్ ప్రీతిని దృష్టి యందుంచుకోవాలనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. లేనిచో ఆ పుణ్య కార్యమే అతని వినాశనానికి మరియు దైవ శిక్షకు కారుకుడిని చేస్తుంది. నిశ్చయముగా హజ్ యాత్ర చాలా పుణ్య కార్యము. కాని ఏ వ్యక్తి అయినా కేవలం ప్రజలలో తన గౌరవం పెరుగాలనే ఉద్దేశంతో లేదా ఆచారం, సాంప్రదాయ బద్దత కోసం లేదా ప్రజలతో అతడు హాజి అని పిలిపించుకోవడం కోసం హజ్ యాత్రకు వెళ్ళినచో అతడు తన పూర్వపు విశ్వాసాన్ని కూడ కోల్పోయిన వాడగును.

**(తదుపరి సంచికలో)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఉహుద్ యుద్ధంలో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరుడు హజ్రత్ సఅద్ రజి యొక్క దుఆలు అంగీకరించబడేలా దుఆ చేసిన ఒక సంఘటన ఇలా ఉంది. 'ఆయిషా బిన్త్ సాద్ రజి తన తండ్రి హజ్రత్ సఅద్ రజి ను ఆధారం చేసుకొని ఇలా పేర్కొన్నారు: "అవిశ్వాసులు తిరిగి వచ్చి దాడిని చేసిననప్పుడు, నేను పక్కకు త్రోయబడ్డాను. నేను ఇలా అనుకున్నాను. నేను ఒక్కడినే వారిని ప్రక్కకు త్రోసివేయుదును. లేదా నన్ను నేను విడిపించుకుంటాను, లేదా నేను అమరవీరుడు అవుతాను.

ఒక రచయిత ఇలా వ్రాశారు, "హుజూర్ (స) ఉహుద్ మైదానం నుండి మదీనాకు తిరిగి వచ్చినప్పుడు, హజ్రత్ బిలాల్ రజి మగ్రిబ్ సమయానికి అధాన్ ఇచ్చారు. హజ్రత్ సాద్ బిన్ ఉబదహ్ మరియు హజ్రత్ సాద్ బిన్ ముఅద్‌ల రజిల సహాయంతో దైవ ప్రవక్త (స) నమాజ్ చేయడానికి మసీదుకు వచ్చారు. నమాజ్ చేసిన తరువాత, దైవ ప్రవక్త (స) తమ ఇంటికి తిరిగి వెళ్ళారు. ఇషాకు హజ్రత్ బిలాల్ రజి మరోసారి అజాన్‌ను ఇచ్చారు, కాని దైవ ప్రవక్త (స) నిద్ర కారణంగా రాలేకపోయారు.

హజ్రత్ హమ్నా బింత్ జహష్ రజిను గురించి ఇలా ఉంది: ఆమెకు తన సోదరుడు అమరవీరుడయ్యాడని చెప్పినప్పుడు, "అల్లాహ్ అతనిపై దయ చూపుగాక" అని సమాధానం ఇచ్చింది మరియు ఇలా చెప్పింది:ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. అప్పుడు ప్రజలు ఆమెతో నీ భర్త కూడా అమరుడైనాడని చెప్పారు, అందుకే ఆమె, "అయ్యో! విచారం!" అని పలికింది. అప్పుడు దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు, "భార్యకు తన భర్తతో ఉన్న అనుబంధం ఇతర అనుబంధాల కంటే గొప్పది.

ఉహుద్ యుద్ధంలో, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే వదంతులు మదీనాకు చేరుకున్న ఫలితంగా మదీనా ప్రజలు చాలా అశాంతికి, ఆందోళనకు గురయ్యారు. వీధుల్లో ఏడుపు మరియు అరుపులు వినిపించసాగాయి. ఈ క్రమంలో మదీనాకు చెందిన అన్సార్లకు చెందిన ఒక మహిళ భయపడి బయటకు వచ్చింది. ఆమె ముందు ఆమె సోదరుడు, కొడుకు మరియు భర్త మృతదేహాలు ఉన్నాయి.

" రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఆమెకున్న ప్రేమ ఎంత గొప్పదో చూడండి. ప్రజలు ఆమె తండ్రి, సోదరులు మరియు భర్త మరణం గురించి ఒకరి తర్వాత ఒకరు ఆమెకు తెలియజేసారు, అయినప్పటికీ ఆమె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమమును గూర్చి అడుగుతూనే ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఇంత గాఢమైన ప్రేమను వ్యక్తపర్చినది కూడ ఒక మహిళయే.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రపంచానికి బుద్ధిని ప్రసాదించుగాకా!. వారు పురోగతి పేరుతో ప్రపంచంపు దుర్గంధాలలో పడకుండా, వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను గుర్తించుదురు గాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముస్లిం దేశాలను న్యాయం మీద స్థాపించి, తద్వారా వారు ఐక్యంగా మారడానికి వీలు కల్పించుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క సందేశాన్ని ప్రతి వ్యక్తికి వ్యాప్తి చేయడానికి కూడా అతను మనకు సహాయం చేయును గాకా!.

ఒక విషాదకరమైన వార్త కూడా ఉన్నది. బహవల్‌పూర్ జిల్లా ఫతా జిల్లా జమాతే అహ్మదీయా చక్ 84 స్థానిక అధ్యక్షుడిగా ఉన్న ఖిజర్ హయాత్ చీమా సాహిబ్ కుమారుడు తాహిర్ ఇక్బాల్ చీమా సాహిబ్ ఇటీవలే అమరుడయ్యాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**"సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 08 మార్చి 2024 (08 అమాన్ 1403) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టిల్‌ఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం"**

ఈ జుమా ప్రసంగంను అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ సౌజన్యంతో బదర్ ప్రచురిస్తుంది.

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِينَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ۔

ఉహుద్ యుద్ధంలో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరుడు హజ్రత్ సఅద్ రజి యొక్క దుఆలు అంగీకరించబడేలా దుఆ చేసిన ఒక సంఘటన ఇలా ఉంది. 'ఆయిషా బిన్త్ సాద్ రజి తన తండ్రి హజ్రత్ సఅద్ రజి ను ఆధారం చేసుకొని ఇలా పేర్కొన్నారు: "అవిశ్వాసులు తిరిగి వచ్చి దాడిని చేసిననప్పుడు, నేను పక్కకు త్రోయబడ్డాను. నేను ఇలా అనుకున్నాను. నేను ఒక్కడినే వారిని ప్రక్కకు త్రోసివేయుదును. లేదా నన్ను నేను విడిపించుకుంటాను, లేదా నేను అమరవీరుడు అవుతాను. అంతలోనే నేను అకస్మాత్తుగా ఎర్రటి రంగుతో ఉన్న వ్యక్తిని చూశాను. మరల ఇలా అన్నాడు: "విగ్రహారాధకులు మమ్మల్ని ఓడించడానికి దగ్గరగా వచ్చారు. ఈ వ్యక్తి తన చేతిని గులకరాళ్ళతో నింపి శత్రువులపైకి విసిరాడు. అకస్మాత్తుగా, నాకు మరియు ఆ వ్యక్తికి మధ్యలో మిఖ్దాద్ వచ్చాడు. నేను అతని గురించి (మిక్దాద్) అడగాలనుకున్నాను. అతను నాతో ఇలా అన్నాడు: 'ఓ సాద్! వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం. హుజూర్ (స) నిన్ను పిలుస్తున్నారు. నేను లేచి నిలబడ్డాను మరియు నాకు ఎలాంటి హాని జరగలేదని భావించాను. సాద్ రజి అంతకు ముందు గాయపడ్డాడు లేదా నొప్పితో ఉన్నాడు. మరల ఇలా తెలిపాడు: "ఆ పిలుపు విన్న వెంటనే, నేను లేచి నిలబడి, నాకేమీ హాని జరగనట్లుగా భావించాను. నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళాను మరియు హుజూర్ (స) నన్ను తమ ముందు కూర్చోబెట్టారు. నేను బాణం వేయబోతున్న ప్రతిసారీ ఇలా దుఆ చేశాను: 'ఓ అల్లాహ్! ఇది నీ బాణం, దానితో నీ శత్రువును మట్టుబెట్టుము. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేశారు. 'ఓ అల్లా! సాద్ దుఆను అంగీకరించుము. ఓ అల్లాహ్! సాద్ లక్ష్యాన్ని గురి తప్పకుండా చూడుము. ఓ సాద్! నీ కోసం నా తల్లి, తండ్రి అంకితమవును గాకా!.' ఆ తరువాత నేను వేసే ప్రతి బాణంను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేసేవారు. 'ఓ అల్లాహ్! అతని లక్ష్యాన్ని గురి తప్పకుండా చూడుము మరియు అతని దుఆను అంగీకరించుము. చివరికి నా విల్లుల పొదలో ఉన్న బాణాలన్ని అయిపోయిన తరువాత కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ విల్లుల పొదలోని బాణాలను నా ముందు పర్చినారు. ఆ క్రమంలో నాకు మొనలేని మరియు రెక్కలు లేని ఒక బాణాన్ని ఇచ్చారు. అనగా తల భాగం సరిగాలేదు. వెనకభాగం సరిగా లేదు. మరల ఇలా తెలిపారు. ఆ బాణాన్ని ఇచ్చారు. ఆ బాణం ఇతర బాణాల కంటే వేగంగా వెళ్ళింది.

అల్లామా జెహరి ఇలా వ్రాసారు. ఆ రోజున సఅద్ రజి వెయ్యి బాణాలను వేశారు.

(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 200–201, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ అంశాన్ని గూర్చి ఈ విధముగా వ్రాసారు. సఅద్ బిన్ వఖాస్ రజికు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా బాణాలను అందించేవారు. హజ్రత్ సఅద్ రజి శత్రువులపై బాణాలపై బాణాల వర్షమును కురిపిస్తుండేవారు.

ఒకానొక సందర్భంలో, పవిత్ర ప్రవక్త సాద్ రజిను ఉద్దేశించి, 'నా తల్లి మరియు తండ్రి నీకు అంకితం అవుదురు గాకా!. బాణాలు వేస్తూనే ఉండండి!' అని అన్నారు. సఅద్ రజియల్లాహ్ తాలా అన్హు తమ చివరి వయస్సు వరకు ఆయా పదాలను చాలా గొప్పగా గర్వంగా చెప్పుకునేవారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 495)

ఒక కథనంలో, హజ్రత్ సాద్ బిన్ అబీ వక్కాస్ రజి ఇలా చెప్పినట్లు నమోదు చేయబడింది: "ఉహుద్ యుద్ధంరోజున, దైవ ప్రవక్త (స) తన విల్లుల పొదలో నుండి బాణాలను తీసి, నా కోసం వాటిని విస్తరించి ఇలా అన్నారు 'ఈ బాణాలు వేయండి! మీ కోసం నా తల్లి మరియు తండ్రి అంకితం అవుదురు గాకా!." (సహీబుఖారీ, కితాబుల్–మఘాజీ, బాబ్ ఇజ్ హమ్మత్ తైఫత్నీ మింకమ్ హదీస్ 4055)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాల మేరకు, ఖలీద్ బిన్ వాలిద్ నాయకత్వంలో ప్రారంభించబడిన పర్వతంపై దాడిని హజ్రత్ ఉమర్ రజి ఎలా తిప్పికొట్టారు?.

దీనికి సంబంధించి ఇలా గలదు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరుల బృందంతో ఒక చిన్న కొండపై ఉన్నప్పుడు, ఖురైషుల బృందం అకస్మాత్తుగా కొండపైకి చేరుకుంది. వీరిలో ఖలీద్ బిన్ వలీద్ కూడా ఉన్నాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువులను పైభాగంలో చూసినప్పుడు, హుజూర్ (స) ఇలా ప్రార్థించారు: **అల్లాహుమ్మ ఇన్నహు లా యన్‌బఘీ లహుం అన్ యఅలూనా అల్లాహుమ్మా లా ఖువ్వతలనా ఇల్లా బిక** అనగా "ఓ అల్లాహ్, మమ్మల్ని ఓడించే శక్తిని వారికి ఇవ్వకుము. ఓ అల్లాహ్!, నీ సహాయం తప్ప మాకు ఏ శక్తి, ఏ బలం లేదు." ఆ సమయంలో, హజ్రత్ ఉమర్ ఫరూఖ్ రజి ముహాజిరిన్ బృందంతో వారిని ఎదుర్కొని వారిని కొండపై నుండి క్రిందికి బలవంతంగా తరిమికొట్టారు. ఈ సంఘటన కారణంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ క్రింది సూక్తిని అవతరింప జేశాడు. **వలా తహినూ వలా తహజనూ వ అన్‌తుముల్ అఅలౌన ఇన్ కుంతుమ్ మూమినీన** (ఆలే ఇమ్రాన్: 140) అనగా "నిరాశ చెందకు, దుఃఖించకుము మరియు మీరు విశ్వాసులైతే, మీకు ఖచ్చితంగా విజయం లభిస్తుంది.

(సీరతుల్ హల్బియా సంపుటి 2, పేజి 323, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

ఈ సంఘటనను వివరిస్తూ హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా అన్నారు: "దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పర్వతంపైకి చేరుకునప్పుడు, ఖలీద్ బిన్ వలీద్ నేతృత్వంలోని ఖురైష్ బృందం పర్వతం పైకి ఎక్కి దాడి చేయడానికి ప్రయత్నించింది, అయితే దైవ ప్రవక్త (స) ఆజ్ఞపై, హజ్రత్ ఉమర్ రజి కొద్దిమంది ముహాజిర్ అనుచరులతో కలిసి వారితో పోరాడారు. వారిని వెళ్ళగొట్టారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 497)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివ సల్లం గాయపడినప్పటికీ తన సహచరుల పట్ల శ్రద్ధ వహించడం గురించి ప్రస్తావించబడింది. హజ్రత్ ఆయిషా రజి ఇలా వివరించారు. ఉహుద్ యుద్ధం రోజు గురించి హజ్రత్ అబూ బకర్ రజి ప్రస్తావిస్తే, 'ఆ రోజు మొత్తం తల్హాకు చెందినది' అని చెప్పేవారు, ఆపై ఇలా వివరించాడు, ఉహుద్ యుద్ధం రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు తిరిగి వచ్చిన వారిలో నేను కూడా ఉన్నాను. హుజూర్ (స)ను కాపాడుతూ ఒక వ్యక్తి పోరాడుతున్నట్లు నేను చూశాను." కథకుడు ఇలా చెప్పాడు, "ఈ వ్యక్తి దైవ ప్రవక్తను కాపాడుతున్నాడని నేను భావిస్తున్నాను. అనగా అబూబకర్ రజి తెలిపి ఉండవచ్చును. హజ్రత్ అబూ బకర్ రజి ఇలా అన్నారు, 'ఆ వ్యక్తి తల్హా అయితే బాగుండును అని నేను అనుకున్నాను. నేను ఆ అవకాశాన్ని పోగొట్టుకున్నాను, కావున పోనివ్వండి. కాని ఆ వ్యక్తి నా జాతి ప్రజలలో ఒకరై ఉంటే అది నాకు చాలా సంతోషాన్నిస్తుంది. మొత్తానికి వారు ఇలా తెలిపారు. నాకు మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మధ్యలో ఒక వ్యక్తి ఉన్నాడు. అతనిని నేను గుర్తించలేక పోతున్నాను. వాస్తవానికి నేను ఆ వ్యక్తి కంటే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా దగ్గరిలో ఉన్నాను. అతను చాలా వేగంగా నడుస్తున్నాడు, నేను అంత వేగంగా నడవలేక పోయాను. ఆ వ్యక్తి హజ్రత్ అబూ ఉబైదా బిన్ జర్రాహ్ రజి అని నేను గుర్తించాను. నేను దైవ ప్రవక్త (స) వద్దకు చేరుకున్నాను. అప్పటికే హుజూర్ (స) దిగువ కోత అనగా, రెండు ముందు దంతాలు మరియు కోరల మధ్య ఉన్న దంతం విరిగిపోయింది, హుజూర్ (స) ముఖానికి గాయమైంది. హుజూర్ (స)తలకు చెందిన కవచపు మేకులు హుజూర్ (స) చెంపలోకి గుచ్చుకున్నాయి. దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు, 'మీరిద్దరూ వెళ్లి మీ సహచరుడికి సహాయం చేయండి. అనగా వారు హజ్రత్ తల్హా అని అర్థం. వారు రజి చాలా రక్తాన్ని కోల్పోయారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా నన్ను కాపాడండి అని చెప్పడానికి బదులుగా, తల్హాను చూసుకోండి అని అన్నారు. (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 199, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) అతను ఏ స్థితిలో ఉన్నాడో చూడండి మరియు అతని గాయాలకు చికిత్స చేయండి తల్హాను చూసుకోండి అని దైవ ప్రవక్త (స) సూచించారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివ సల్లం జియాద్ బిన్ సకాన్ రజి పట్ల చూపిన ప్రేమ మరియు ఆప్యాయత గురించి ప్రస్తావన గలదు. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఆయనకున్న ప్రేమను గూర్చిన ప్రస్తావన గలదు. ఈ విషయంలో, ఇబ్న్ ఇస్‌హాక్ ఇలా వ్రాశాడు, "అవిశ్వాసులు అల్లాహ్ యొక్క ప్రవక్తను చుట్టుముట్టినప్పుడు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: **మన్ రజులున్ య్యష్‌రీ లనా నఫ్‌సహు** అనగా "మా కొరకు ఎవరు తమను తాము అంకితం చేసుకుంటారు?" అందుకు జియాద్ బిన్ సకాన్ మరియు ఐదుగురు అన్సారీ సహచరులు లేచి నిలబడ్డారు. కొందరు వారు ఉమ్మరా బిన్ యాజిద్ బిన్ సకాన్ అని చెప్పారు. మొత్తానికి అలా వారు దైవ ప్రవక్త (స) ముందు గొప్ప ధైర్యసాహసాలను ప్రదర్శించారు. ఆ తరువాత ఒక్కొక్కరుగా వీరమరణం పొందారు. చివరికి జియాద్ లేదా అమ్మార మాత్రమే మిగిలిపోయారు. వారు కూడ పోరాడుతూనే ఉన్నారు, ఈ క్రమంలోనే వారికి చాలా గాయాలైనాయి. తరువాత ముస్లింల బృందం తిరిగి వచ్చి అవిశ్వాసులను దైవ ప్రవక్త (స) నుండి దూరంగా నెట్టివేసింది. ఆ తరువాత, దైవ ప్రవక్త (స) "జియాద్ బిన్ సకాన్‌ను నా దగ్గరికి తీసుకురండి" అని చెప్పారు, కాబట్టి సహచరులు అతనిని దైవ ప్రవక్త (స) దగ్గరకు తీసుకువచ్చారు. దైవ ప్రవక్త తన శుభప్రదమైన పాదాలను జియాద్‌కు దిండుగా ఉపయోగించారు. మరియు జియాద్ రజి దైవ ప్రవక్త యొక్క శుభప్రదమైన పాదాలపై తమ చెంపను ఉంచే స్థితిలో మరణించాడు. అతని శరీరానికి 14 గాయాలయ్యాయి. (సుబులుల్–హుదా వర్రిషాద్, సంపుటి. 4, దార్ అల్–కుతుబుల్–'ఇల్మియా, బెహ్రూత్ పేజి. 203)

ఈ సంఘటనలలో కొన్నింటిని నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. ఈ కథనాలలో కొన్ని కొత్త అంశాలు లేదా కొన్ని కొత్త భాగాలు ఉన్నాయి, లేదా కథనం యొక్క విభిన్న శైలిలో ఉంది. ఈ కారణంగా, నేను వాటిని మళ్లీ ప్రస్తావించుతున్నాను.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహుద్ నుండి మదీనాకు తిరిగి రావడంను గూర్చిన కథనాలు ఇలా ఉన్నాయి. ఉహద్ యుద్ధం రోజున, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహుద్ యొక్క అమరవీరులను సమాధి చేసిన తర్వాత, హుజూర్ (స) మదీనాకు తిరిగి వచ్చారు. (దైరా మఆరిఫ్ సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ (స), సంపుటి 7, బజ్మ్–ఇ–ఇక్బాల్ లాహెూర్, పే. 55) సుబుల్ అల్–హుదా వ అల్–రషద్, సంపుటి 4, దార్ అల్–కుతుబ్ అల్–ఇల్మియా, బెహ్రూత్, పేజి 227).

మదీనాలో మగ్రిబ్ నమాజులు చేసిన విషయం కూడా ప్రస్తావించబడింది.

ఈ క్రమంలో, ఒక రచయిత ఇలా వ్రాశారు, "హుజూర్ (స) ఉహుద్ మైదానం నుండి మదీనాకు తిరిగి వచ్చినప్పుడు, హజ్రత్ బిలాల్ రజి మగ్రిబ్ సమయానికి అథాన్ ఇచ్చారు. హజ్రత్ సాద్ బిన్ ఉబదహ్ మరియు హజ్రత్ సాద్ బిన్ ముఅద్‌ల రజిల సహాయంతో దైవ ప్రవక్త (స) నమాజ్ చేయడానికి మసీదుకు వచ్చారు. నమాజ్ చేసిన తరువాత, దైవ ప్రవక్త (స) తమ ఇంటికి తిరిగి వెళ్ళారు. ఇషాకు హజ్రత్ బిలాల్ రజి మరోసారి అజాన్‌ను ఇచ్చారు, కాని దైవ ప్రవక్త (స) నిద్ర కారణంగా రాలేకపోయారు. అనగా హుజూర్ విశ్రాంతి తీసుకుంటూ నిద్రపోతున్నారు. అదాన్ తర్వాత నమాజ్ సమయానికి మసీదుకు రాలేకపోయారు. హజ్రత్ బిలాల్ రజి దైవ ప్రవక్త (స) యొక్క గుమ్మం బయట కూర్చుని వేచి ఉ

న్నారు. అంతేగాని తిరిగి వచ్చి నమాజ్ చదివించలేదు. ఎదురు చూస్తూనే ఉన్నారు. రాత్రి చాలా సమయం గడిచిన తర్వాత, హజ్రత్ బిలాల్ రజి ప్రవక్తను నమాజ్ కోసం పిలిచారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజు కోసం వచ్చినప్పుడు, హుజూర్ (స) ఆరోగ్యం మునుపటి కంటే మెరుగ్గా ఉంది. ఇషా నమాజు చదివించిన తరువాత, ప్రవక్త (స) తన ఇంటికి తిరిగి వెళ్లారు. సహచరులు నమాజ్ ప్రాంతం నుండి దైవ ప్రవక్త ఇంటి వరకు వరుసలను ఏర్పాటు చేశారు. దైవ ప్రవక్త వారి మధ్య నుండి నడిచి ఒంటరిగా ఇంటికి వెళ్ళారు. ఈ సమయంలో, ఎవరి సహాయం తీసుకోవల్సిన అవసరం రాలేదు. హుజూర్ (స) మగ్రిబ్ నమాజ్ కోసం ఇతరుల సహాయంతో వచ్చారు. ఆ తరువాత విశ్రాంతి తీసుకున్నారు. ఇషా నమాజ్ ఆలస్యంగా చేశారు. ఆ సమయంలో వచ్చే సమయంలో గాని , వెళ్ళే సమయంలో గాని ఎవరి సహాయం తీసుకోలేదు. ఆ సమయంలో, కొంతమంది మహిళలు హజ్రత్ హంజా రజి మరణంను తలచుకొని విలపిస్తున్నారు, కాబట్టి దైవ ప్రవక్త వారిని అలా చేయకూడదని ఆపారు. (నేను మునుపటి ఉపన్యాసంలో కూడా పేర్కొన్నాను). దైవ ప్రవక్త (స) తన ఇంటికి తిరిగి వచ్చేసరికి, కాపలా ఉన్నవారిని పక్కన పెడితే, స్త్రీ పురుషులందరూ తమ తమ ఇళ్లకు తిరిగి వచ్చారు. (దైరా మఆరిఫ్ సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ (స). సంపుటి 7, బజ్మ్-ఇ-ఇక్బాల్, లాహోర్, పేజి 63 నుండి తీసుకోబడింది) విధుల్లో ఉన్నవారు మాత్రమే అక్కడ ఉన్నారు.

దీని గురించి హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా పేర్కొన్నారు: "సంబంధిత ఏర్పాట్లన్ని పూర్తి చేసిన తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సాయంత్రం వేళలో తిరిగి మదీనాకు బయలుదేరారు." (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి. ఎం.ఏ పేజి 502) అనగా పనులన్నీ పూర్తయ్యాయి. వారు గాయపడినందున వారు వెంటనే ఇంటికి తిరిగి రాలేదు. కాదు, వారు చేయవలసిన పనులన్నీ పూర్తి చేశారు. ఆ తరువాత ఇంటికి వచ్చారు.

ఇంతకుముందు, మదీనా స్త్రీల ఆదర్శప్రాయమైన సహనం మరియు ఓర్పుకు చెందిన ఉదాహరణలను నేను ప్రస్తావించాను. దీనికి సంబంధించి మరిన్ని ఉదాహరణలు కూడా ఉన్నాయి.

హజ్రత్ హమ్నా బింత్ జహష్ రజి యొక్క భావోద్వేగాలు ఏమిటి?. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహుద్ యుద్ధం తర్వాత మదీనాకు తిరిగి వచ్చినప్పుడు, హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి భార్య హజ్రత్ హమ్నా బిన్త్ జహష్ హుజూర్ (స)ను కలిశారు. ఆమె సోదరుడు హజ్రత్ అబ్దుల్లా బిన్ జహష్ రజి అమరుడయ్యారని ప్రజలు ఆమెకు తెలియజేశారు. అందుకు ఆమె ఇలా సమాధానం ఇచ్చింది: ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. ఆమె అతనికి క్షమాపణ కొరకు ప్రార్థించింది. అప్పుడు వారు ఆమె మామ హజ్రత్ హంజా రజి యొక్క బలిదానం గురించి ఆమెకు తెలియజేసారు, అందుకు ఆమె మళ్లీ ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్ అని సమాధానం ఇచ్చింది. మరియు ఆమె అతని క్షమాపణ కోసం ప్రార్థించింది. ఆ తర్వాత, ఆమె భర్త హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి కూడా అమరవీరుడయ్యాడని ప్రజలు ఆమెకు తెలియజేశారు, దానితో ఆమె ఏడవడం ప్రారంభించింది మరియు ఆందోళన చెందింది. అప్పుడు దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు, "భర్త తన భార్య దృష్టిలో ప్రత్యేక హోదాను కలిగి ఉంటాడు." (సిరత్ ఇబ్న్ హిషామ్, పేజి 396, దార్ ఇబ్న్ హజ్మ్, బెహరూత్)

మరొక కథనములో ఇలా గలదు. హజ్రత్ హమ్నా బింత్ జహష్ రజిను గురించి ఇలా ఉంది: ఆమెకు తన సోదరుడు అమరవీరుడయ్యాడని చెప్పినప్పుడు, "అల్లాహ్ అతనిపై దయ చూపుగాక" అని సమాధానం ఇచ్చింది మరియు ఇలా చెప్పింది:ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. అప్పుడు ప్రజలు ఆమెతో నీ భర్త కూడా అమరుడైనాడని చెప్పారు, అందుకే ఆమె, "అయ్యో! విచారం!" అని పలికింది. అప్పుడు దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు, "భార్యకు తన భర్తతో ఉన్న అనుబంధం ఇతర అనుబంధాల కంటే గొప్పది. (సునన్ ఇబ్న్ మాజా, కితాబ్ అల్-జనాయిజ్, బాబ్ మా జా ఫి ఎల్-బుకా'అలా ఎల్-మయిత్, హదీస్1590)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబేహ్ రహ్మ కూడా ఈ సంఘటనను తన స్వంత మాటలలో ఒక జుమా ప్రసంగంలో ప్రస్తావించారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ అమరుడైన సంఘటనను. ఆ విషయం తెలుసుకున్న వారి భార్య ప్రతి స్పందనను గూర్చి ప్రస్తావించారు. వారు రహ్మ ఇలా తెలిపారు. "ఒకరి కంటే ఎక్కువ మంది దగ్గరి బంధువులను కోల్పోయిన సహచరులు మరియు సహచరురాల్లు ఆ బాధను తట్టుకోలేరని భావించి అనగా తమ ప్రియమైన వారిని కోల్పోవడం గురించి ఒకేసారి చెప్పకుండా, ఒకరి కంటే ఎక్కువ మంది అమరులైనచో వారి గురించి ఒక్కసారియే చెప్పకుండా నెమ్మది నెమ్మదిగా చెప్పేవారు. ముందుగా ఒకరి గురించి, ఆ తరువాత మరొకరి గురించి, ఆ తరువాత మూడవ వ్యక్తి గురించి చెప్పేవారు. అలా వారు ఎక్కువగా బాధ పడకూడదని చేసేవారు. ఈ క్రమంలోనే హజ్రత్ అబ్దుల్లా సోదరి, హమ్నా బింత్ జహష్ రజి దైవ ప్రవక్త వద్దకు వచ్చినప్పుడు, హుజూర్ (స) ఆమెతో ఇలా అన్నారు: 'ఓ హమ్నా, ఓపికపట్టండి మరియు మీ సృష్టికర్త నుండి గొప్ప బహుమతిని కోరుకొనుము. అందుకు ఆమె ఓ రసూలుల్లాహ్ (స) ఎవరి విషయంలో? అని అడిగింది. అందుకు ప్రవక్త ఇలా సమాధానమిచ్చారు. మీ మామగారైన హంజా రజి విషయంలో . అందుకు హజ్రత్ హమ్నా రజి ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. గఫర లహు వ రహ్మహు హనియ్యన్ లహు షహాదత్ అని పలికారు. ఆ తరువాత మరల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం 'ఓ హమ్నా, ఓపికపట్టండి మరియు మీ దేవుని నుండి గొప్ప బహుమతిని కోరుకోండి' అని అన్నారు. అందుకు 'ఎవరి విషయంలో? అని హమ్నా అడిగింది. అందుకు హుజూర్ (స) నీ సోదరుడు అబ్దుల్లాహ్ విషయంలో అని సమాధానం ఇచ్చారు. అందుకు హమ్నా రజి మరల ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. గఫర లహు వ రహ్మహు హనియ్యన్ లహు షహాదత్ అని పలికారు. ఆ తరువాత హుజూర్ (స) మరల 'ఓ హమ్నా, ఓపికపట్టండి మరియు మీ దేవుని నుండి గొప్ప బహుమతిని కోరుకోండి' అని అన్నారు. అందుకు 'ఎవరి విషయంలో? అని హమ్నా అడిగింది. అందుకు హుజూర్ (స) ముస్అబ్ బిన్ ఉమైర్ రజి విషయంలో అని అన్నారు. అప్పుడు హజ్రత్ హమ్నా రజి ఇలా పలికింది. ' అయ్యో! విచారం!. అది విన్న అల్లాహ్ ప్రవక్త (స) 'నిశ్చయంగా, నిశ్చయముగా భర్త ఇతరుల కంటే ఎక్కువగా భార్యపై హక్కును కల్గియున్నాడు అని అన్నారు. ఆ తరువాత కేవలం భర్త కోసమే ఇలా ఎందుకు పలికావు? అని అడిగారు. అందుకు ఆమె ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని పిల్లలు అనాథలుగా మారారని నాకు అనిపించింది , ఇది నాకు ఆందోళన కలిగించింది మరియు ఈ స్థితిలో నేను ఈ మాటలు చెప్పాను అని సమాధానం ఇచ్చింది. "ఇది విన్న తరువాత, దైవ ప్రవక్త(స) ముస్అబ్ రజి పిల్లల కోసం ఇలా ప్రార్థించారు, 'ఓ అల్లాహ్, వారి సంరక్షకుడిగా మరియు పోషకుడిగా ఉండుము. వారితో దయ మరియు ఆప్యాయతతో వ్యవహరించుము మరియు వారిని బాగా చూసుకొనుము." (ఖుత్బాతే తాహిర్ ఖిలాఫత్ కంటే ముందు. పేజి 363)

హజ్రత్ హిందా రజి గురించి, నేను మునుపటి జుమా ప్రసంగంలో ప్రస్తావించాను. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఆమెకున్న ప్రేమ , అభిమానం మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను పొందేందుకు ఆమె చేసిన ప్రయత్నం గురించి ఇలా పేర్కొన్నారు. ఆమె భర్త, సోదరుడు మరియు ఆమె కొడుకు అందరూ అమరులయ్యారని ఆమె తెలుసుకున్నప్పుడు, ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఆమె వారిని మదీనాకు తిరిగి తీసుకురావాలని కోరుకుంది. అయితే, తర్వాత ఆమె వారిని తిరిగి ఉహుద్‌కు తీసుకువెళ్లింది. ఈ విషయంలో, ఉహుద్‌లో అమరులైన వారిని ఉహుద్‌లో ఖననం చేయాలనేది సర్వశక్తిమంతుడైన దేవుని కోరిక అని మరిన్ని వివరాలు తెలుపుతున్నాయి.

ఇంత వరకు నేను ప్రస్తావించాను. హజ్రత్ ఆయిషా రజి ఉహుద్‌లో ఏమి జరిగిందోతెలుసుకోవడానికి బయలుదేరారు. ఉహద్ నుండి తిరిగి వస్తున్న హజ్రత్ హిందా రజిను ఆమె ఆరా తీశారు. అందుకు ఆమె ఇచ్చిన సమాధానంను గూర్చి నేను గత జుమా ప్రసంగంలో ప్రస్తావించాను - ఈ సంఘటన గురించి మరిన్ని వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: హజ్రత్ హిందా రజి ఇలా సమాధానమిచ్చింది.: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సజీవంగా ఉన్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమంగా ఉన్నచో ప్రతి విపత్తును భరించగలం. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బాగుంటే, మరేమీ పట్టింపు లేదు. ఆ తరువాత హజ్రత్ హింద్ రజి ఈ క్రిందిసూక్తిని పఠించారు: **వ రద్దల్లాహు ల్లజీన కఫరూ బిఘైజిహిం లం యనాలూ ఖైరన్ వ కఫా అల్లాహుల్ మోమినీనల్ ఖితాల వ కాన ల్లాహు ఖవియ్యన్ అజీజ. (అల్ అహజాబ్:26)** అనగా అల్లాహ్ అవిశ్వాసమును అవలంబించు వారికి ఎట్టి మేలు జరుగుకుండా కోపతాపాలతో తిరిగి పంపివేసెను. అల్లాహ్ విశ్వాసుల కొరకు యుద్ధంలో చాలును. అల్లాహ్ గొప్ప బలవంతుడు, శక్తి వంతుడు."

ఒంటెపై ఎవరున్నారు? అని హజ్రత్ ఆయిషా రజి అడిగారు. అందుకు హజ్రత్ హింద్ రజి ఇలా అన్నారు: "నా సోదరుడు, నా కొడుకు ఖల్లాద్ మరియు నా భర్త అమర్ బిన్ జమూహ్." "మీరు వారిని ఎక్కడికి తీసుకెళుతున్నారు?" అని

హ॥జ్రత్ ఆయిషా రజి తెలుసుకున్నారు. అందుకు ఆమె "నేను వారిని ఖననం చేయడానికి మదీనాకు తీసుకువెళుతున్నాను." అని సమాధానమిచ్చింది. ఆమె తన ఒంటెను లాగడానికి ప్రయత్నించింది, కానీ ఒంటె ఆ ప్రదేశంలోనే కూర్చుంది. హ॥జ్రత్ ఆయిషా రజి ఇలా అన్నారు: "ఒంటె మీద చాలా భారం ఉంది." హ॥జ్రత్ హింద్ రజి ఇలా పేర్కొన్నారు: "ఈ ఒంటె సాధారణంగా రెండు ఒంటెల భారాన్ని మోయగలదు. కానీ ప్రస్తుతం అందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతోంది. ఆమె ఒంటెను తిట్టింది, అందుకు అది లేచి నిలబడింది. కానీ ఆమె దానిని మదీనా వైపు మళ్లించడానికి ప్రయత్నించినప్పుడు, అది మళ్లీ కూర్చుంది. అప్పుడు ఆమె దానిని ఉహద్ వైపు లాగినప్పుడు, అది వేగంగా నడవడం ప్రారంభించింది. హ॥జ్రత్ హింద్ రజి ప్రవక్త (స) వద్దకు వచ్చి ఈ సంఘటన గురించి తెలియజేసింది. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా సమాధానమిచ్చారు: "ఈ ఒంటె దైవ ఆజ్ఞలో ఉంది (అంటే, మదీనా వైపు వెళ్ళకూడదు. ఉహద్‌లో ఉండమని దైవ ఆజ్ఞ ప్రకారం) మీ భర్త ఉహద్‌కు వెళ్లే ముందు మీతో ఏమైనా చెప్పారా?" అని మరల హుజూర్ (స) ప్రశ్నించారు. అందుకు ఆమె ఇలా జవాబిచ్చింది: "అమర్ ఉహద్ కోసం బయలు దేరబోతున్నప్పుడు, అతను కాబా వైపు తిరిగి, 'ఓ అల్లాహ్! అవమానకరమైన స్థితిలో నన్ను నా ప్రియమైనవారి వద్దకు తిరిగి తీసుకరాకుము. మరియు నాకు అమరత్వంను ప్రసాదించుము." మహా ప్రవక్త (స) ఇలా సమాధానమిచ్చారు: "ఈ కారణంగానే మీ ఒంటె కదలలేదు. ఓ అన్సార్ జాతి ప్రజలారా! మీలో కొంతమంది పుణ్యాత్ములు ఉన్నారు, వారు దేవుని పేరు మీద ప్రమాణం చేస్తే, సర్వశక్తిమంతుడైన దేవుడు ఆ ప్రమాణాన్ని ఖచ్చితంగా నెరవేరుస్తాడు. అమర్ బిన్ జమూహ్ నిజంగా వారిలో ఒకడు. ప్రవక్త (స) అమర్ బిన్ జమూహ్ భార్య వైపు తిరిగి ఇలా అన్నారు: "ఓ హింద్! నీ సోదరుడు వీరమరణం పొందబడినప్పటి నుండి, దేవదూతలు అతనిని తమ చాయలోకి తీసుకోని అతనిని సమాధి చేయడానికి వేచి ఉన్నారు." అమరవీరులను సమాధి చేసే వరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడే ఉన్నారు. మరల ఇలా అన్నారు: "ఓ హింద్! అమర్ బిన్ జమూహ్, నీ కొడుకు ఖల్లాద్ మరియు నీ సోదరుడు అబ్దుల్లా స్నేహితులుగా స్వర్గంలో కలిసి ఉన్నారు. అప్పుడు హింద్ ఇలా విన్నవించుకున్నది. "ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నన్ను కూడ వారి సహవాసంలో ఉంచాలని దయచేసి ప్రార్థించండి. (కితాబుల్ మఘాజి, సంపుటి 1, పేజి 232-233. ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

సాద్ బిన్ అబీ వకాస్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బను దీనార్ తెగకు చెందిన ఒక మహిళ ముందు నుండి వెళ్ళుచున్నారు. ఆమె భర్త, సోదరుడు మరియు తండ్రి అందరూ ఉహుద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పోరాడుతూ అమరులయ్యారని వివరించారు. ఆమెకు సంతాపాన్ని తెలియజేసినప్పుడు, ఆమె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమం గురించి అడిగింది. అందుకు ప్రజలు ఇలా సమాధానమిచ్చారు: ఓఫలాన ! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బాగానే ఉన్నారు మరియు అల్లా దయతో ఆయన మనమందరం కోరుకునే విధంగా ఉన్నాడు. అందుకు ఆ స్త్రీ మరల ఇలా అడిగింది "నాకు చూపించు, నేను స్వయంగా చూడాలనుకుంటున్నాను." అందుకు వారిలో ఒకరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు సైగా చేశారు. ఆమె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూసినప్పుడు, ఇలా పలికింది. 'హుజూర్ (స) క్షేమముగా ఉన్నచో ప్రతి కష్టమే చిన్నదే అవుతుంది. " (సిరత్ ఇబ్న్ హిషామ్, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజి 545)

మరొక కథనంలో, ఆ స్త్రీ కుమారుడు అమరుడయ్యాడని ప్రస్తావన ఉంది. హ॥జ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా తెలిపారు. ఉహుద్ యుద్ధంలో, హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు అనే వదంతులు మదీనాకు చేరుకున్న ఫలితంగా మదీనా ప్రజలు చాలా అశాంతికి, ఆందోళనకు గురయ్యారు. వీధుల్లో ఏడుపు మరియు అరుపులు వినిపించసాగాయి. ఈ క్రమంలో మదీనాకు చెందిన అన్సార్లకు చెందిన ఒక మహిళ భయపడి బయటకు వచ్చింది. ఆమె ముందు ఆమె సోదరుడు, కొడుకు మరియు భర్త మృతదేహాలు ఉన్నాయి. కథకుడు ఇలా పేర్కొన్నాడు: "ఆమె వారిలో ఎవరిని మొదట చూసింది అని నాకు తెలియదు, కానీ ఆమె మృతదేహాలలో చివరి భాగానికి వెళ్ళినప్పుడు, ఆమె వీరు ఎవరు? అని అడిగింది. ప్రజలు 'వీరు మీ సోదరుడు, భర్త మరియు మీ కొడుకు.' అని సమాధానం ఇచ్చారు. అందుకు ఆమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా ఉన్నారు?' అని అడిగింది. అందుకు హుజూర్ (స) క్షేమముగా ఉన్నారు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ మహిళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సన్నిధికి చేరుకోని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పట్టుకొని ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నా తల్లి దండ్రులు మీకు అంకితమైపోవుదురు గాకా!. మీరు క్షేమంగా ఉన్నంత వరకు, నాకు మరే ఇతర నష్టానికి చింత లేదు!" (ముజాముల్-ఔసత్, సంపుటి 5, హదీస్ 7499, దార్ అల్-ఫిక్ర్, బెహ్రూత్ పేజీలు. 329-330)

ఒక కథనం ప్రకారం, ఆ మహిళ పేరు సుమైరా బింత్ కైస్‌గా పేర్కొనబడింది, ఆమె నుమాన్ బిన్ అబ్ద్ అమర్ తల్లి. (కితాబ్ అల్-మాఘాజీ, సంపుటి 1, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజి 251)

ఈ సంఘటనను ప్రస్తావిస్తూ, హ॥జ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఒకసారి ఇలా తెలిపారు: " శుభప్రదమైన సహచరులలో ధైర్యసాహసాలకు సంబంధించిన అనేక ఉదాహరణలు మనకు కనిపిస్తాయి. ప్రాపంచిక పరంగా చూసినచో వందలకొద్దీ దేశాల్లోని లక్షలాది మంది వ్యక్తులలో ఇలాంటి ఉదాహరణలు ఒకటి లేదా రెండు మాత్రమే కనిపిస్తాయి, కాని అనుచరులలో, కొన్ని వేల మంది అనుచరులలోనే వందలాది ఉదాహరణలను మనకు కనిపిస్తుంటాయి. ఇతర వ్యక్తులలో కూడ ఇలాంటి ఉదాహరణలు కనిపిస్తాయి, కానీ లక్షలాది మందిలో ఒకటి లేదా రెండు ఉదాహరణలు మాత్రమే ఉంటాయి, కాని అనుచరుల విషయానికి వచ్చినచో కొన్ని వేల మందిలో కొన్ని వందల ఉదాహరణలు కనిపిస్తాయి. ఆ స్త్రీకి సంబంధించి ఇది ఎంతో గొప్ప ఉదాహరణ.

హ॥జ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు. "నేను ఈ సంఘటనను చాలాసార్లు చెప్పాను మరియు ఈ సంఘటన యొక్క జ్ఞాపకశక్తిని సజీవంగా ఉంచడానికి ప్రతి సమావేశంలో ప్రస్తావించడం విలువైనది. కొన్ని సంఘటనలు చాలా అసాధారణమైనవి, వాటిని మళ్లీ మళ్లీ ప్రస్తావించినప్పటికీ, అవి ఎప్పటికీ పాతవి కావు. అలాంటి ఒక ఉదాహరణయే ఈ మహిళది. ఆమే ఉహద్ యుద్ధం సందర్భంగా ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరమరణం పొందారనే వార్తను విన్నది. కావున ఆందోళన మరియు ఆత్రుతతో, మదీనాలోని ఇతర స్త్రీలతో పాటు, మదీనా బయటికి వచ్చి, ఉహుద్ వైపు నుండి వచ్చిన మొదటి గుర్రపు స్వారీని చూసి, 'ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా ఉన్నారు?' అని ఆమె ప్రశ్నించింది. అందుకు ఆ వ్యక్తి నీ భర్త చనిపోయాడు అని సమాధానం ఇచ్చాడు. అందుకు ఆమె, 'నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అడిగి తెలుసుకుంటున్నాను కాని మీరు నా భర్త గురించి నాకు తెలియజేస్తున్నారు.' అని పలికింది. అప్పుడు అతడు ఆమేతో నీ తండ్రి కూడ చనిపోయాడు అని చెప్పాడు. అందుకు ఆ మహిళ నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి మీతో ఆరా తీస్తే, మీరు నా తండ్రి గురించి నాకు చెప్తున్నారు.' అని పలికింది. అప్పుడు అతడు మరల ఆమేతో , 'మీ సోదరులు ఇద్దరూ కూడా చంపబడ్డారు' అని చెప్పాడు. అందుకు ఆ మహిళ నేను నా బంధువుల గురించి అడగడం లేదు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి విచారిస్తున్నాను.' అని పలికింది. అప్పుడు ఆ అనుచరుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమముగా ఉన్నారని మనస్సులో సంతృప్తిగా ఉన్నందున అతడు ఆమెకు తన బంధువుల మరణాన్ని తెలియజేయడం చాలా ముఖ్యమైన విషయం అని భావించాడు. అయితే, ఈ మహిళకు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం అత్యంత ప్రియమైనది. కావున ఈ కారణంగానే ఆమె తన ప్రశ్నకు

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

సమాధానం చెప్పాలని గట్టిగా అడిగింది. దీనిపై, అతను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బాగానే మరియు క్షేమంగా ఉన్నారని పేర్కొన్నాడు. ఇది విన్న ఆమె, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవించి ఉంటే, ఎవరు చనిపోయినా నాకు ఎలాంటి దుఃఖం లేదు' అని పలికింది. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు. ఈ మహిళ ఉదాహరణ ముందు ఒక "విలేఖరి కూడా సంఘీభావం తెలిపిన వృద్ధ మహిళ యొక్క ఉదాహరణకు ఎటువంటి ప్రాముఖ్యత లేనిది అని స్పష్టంగా తెలుస్తుంది." హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇస్తున్న ఉదాహరణ రెండవ ప్రపంచ యుద్ధంలో ఒక వృద్ధ జర్మన్ మహిళ ప్రదర్శించిన విధానంనకు చెందినది. ఆము కుమారుడు ఆ యుద్ధంలో మరణించాడు. ఈ వార్తలకు స్పందించిన ఆమె వ్యంగ్యంగా నవ్వింది. ఈ సంఘటనను ఆ కాలపు వార్తాపత్రికలలో "ఈ మహిళ తన కొడుకు మరణంపై ఎంతటి సహనంను వ్యక్తం చేసిందో చూడండి! . అందుకు ఆమె ఎటువంటి బాధను వ్యక్తం చేయలేదు, పైగా నవ్వుతూ స్పందించిందని " ప్రచురించడం జరిగింది. దీనిని ప్రస్తావిస్తూ హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు: "ఈ భావ వ్యక్తీకరణలో తీవ్రమైన బాధను మోస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఆమె నవ్వినప్పటికీ, వాస్తవానికి ఆ నవ్వులో తీవ్రమైన బాధ దాగి ఉన్నది. ఆమె అంటే జర్మన్ మహిళ మనస్సులో ఏడుస్తోంది, కానీ బయటకు మాత్రం బాగానే ఉన్నానని చెప్పడానికి ఆమె ధైర్యాన్ని ప్రదర్శించినట్లుగా వ్యవహరించింది. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు. కాని ఆ అనుచరురాలు ఈ విధముగా వ్యవహరించలేదు. ఆమే బాధను దిగమింగుకోని మనస్సులో ఏడుస్తూ బయటికి ఏమి కాలేదన్నట్లుగా వ్యవహరించలేదు. నిజానికి ఆ అనుచరురాలు మనస్సులో కూడ ఎలాంటి బాధను కల్గిలేదు. పైగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సజీవంగా ఉన్నారనే విషయాన్ని తెలుసుకోని సంతోషించ సాగింది. కాని ఆ మహిళ మనస్సులో బాధ దాగి ఉన్నది. ఆ బాధను ఆమే వ్యక్తపర్చకూడదని నిశ్చయించుకున్నది. అనగా జర్మని మహిళ మనస్సులో బాధ నిండి యున్నది. కాని ఆ అనుచరురాలి మనస్సులో ఏ మాత్రం బాధ లేదు. ఇలాంటి అద్భుతమైన ఉదాహరణ ప్రపంచంలో మరెక్కడు లభించదు. ఒకవేళ ఇలాంటి వారిని గూర్చి మిన్హుం మ్మన్ ఖజా నహబహు అని ప్రకటించక పోయినచో మరి ప్రపంచపు ఏ జాతి కొరకు ఈ పదాలను ప్రకటించవలెను. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి మరల ఇలా పేర్కొన్నారు. "నేను ఈ మహిళ యొక్క ఈ సంఘటనను చదివినప్పుడు, నా హృదయం ఆమె పట్ల గౌరవం మరియు మర్యాదతతో నిండిపోయితుంది. ఈ పవిత్రురాలైన మహిళ అభయాన్ని పొందాలని నా హృదయం కోరుకుంటుంది. ఆపై నా చేతులతో నా కన్నులను అద్దుకోవాలని ఉన్నది. ఎందుకనగా ఆమే మన ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల తమ అసాధారణమైన ప్రేమ ఆదర్శముగా వదిలినది. (ఖుత్బాత్-ఎ-మహమూద్, సంపుటి 20, పేజీలు. 542-543)


మరల ప్రేమ మరియు అభిమానాలతో కూడిన ఈ వ్యక్తీకరణను వివరిస్తూ, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి మరోచోట ఇలా పేర్కొన్నారు. " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఆమెకున్న ప్రేమ ఎంత గొప్పదో చూడండి. ప్రజలు ఆమె తండ్రి, సోదరులు మరియు భర్త మరణం గురించి ఒకరి తర్వాత ఒకరు ఆమెకు తెలియజేసారు, అయినప్పటికీ ఆమె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమమును గూర్చి అడుగుతూనే ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఇంత గాఢమైన ప్రేమను వ్యక్తపర్చినది కూడ ఒక మహిళయే. (ఖుర్ూన్-ఎ-ఉలా కి ముసల్మాన్ ఖవాతిన్ కా నమూనా, అన్వరుల్ ఉలూమ్, సంపుటి 25, పేజి. 440)

మరొక ప్రదేశంలో హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు. " ఆ దృశ్యాన్ని ఒక్క క్షణం మీ మనసులో చిత్రించుకోవడానికి ప్రయత్నించండి. మీలో ప్రతి ఒక్కరూ మరణించిన వారిని చూసే ఉండవచ్చును. తమకు సన్నిహితంగా ఉండే వారు చనిపోవడాన్ని చూసే ఉంటారు. కొందరు వారి తల్లి, తండ్రి, సోదరుడు లేదా సోదరి మొ॥ వారు మరణించడాన్ని ప్రత్యక్షంగా చూసి ఉంటారు. ఆ సమయం గురించి ఆలోచించడానికి ప్రయత్నించండి. మరణించబోతున్న వారు తమ బంధువుల ద్వారా అత్యుత్తమ ఆహారాన్ని వండించుకొని, చికిత్స చేయించుకొని మరియు సేవలు చేయించుకొని మరణించే వారి పరిస్థితి ఎలా ఉండెనో ఒక్కసారి ఊహించుకోండి. ఒక్కసారిగా ఆ ఇంట్లో ప్రళయం వచ్చినట్లుగా ఉంటుంది. మరణించే వారికి కేవలం తమను గూర్చిన పట్టింపు తప్ప మరేలాంటి ఆలోచన ఉండదు. కాని ఆౘ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల మనస్సులలో ఎంతటి అభిమానాన్ని నింపారనగా, వారికి హుజూర్ (స) పట్ల కాకుండా మరే విషయం గూర్చి ఏ మాత్రం పట్టింపుయే ఉండేది కాదు. ఈ అభిమానం కూడ హుజూర్ (స) సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ప్రియమైనందునే. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముహమ్మద్ అయినందుకు ఈ ప్రేమాభిమానాలు ఏర్పడలేదు. నిజానికి హుజూర్ (స) అల్లాహ్ తాలా యొక్క సందేశహరులు అయినందున ఈ ప్రేమాభిమానాలు ఏర్పడ్డాయి. మరల వారు రజి ఇలా తెలిపారు. "వాస్తవానికి ఈ ప్రజలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ప్రేమించేవారు. అయితే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రేమించేవాడు కావున వీరు కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించసాగారు. కేవలం పురుషులే కాదు, మహిళలను కూడ చూసినచో వారి మనస్సులో హుజూర్ (స) పట్ల ఎంతటి అభిమానం నిండి యున్నదో మనకు కనిపిస్తుంది. మరల వారు రజి ఇలా తెలిపారు. ఆౘ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ఈ అభిమానాన్ని అల్లాహ్ తాలాయే వారి హృదయాలలో నింపాడు. అయినప్పటికీ, వారు ఎల్లప్పుడూ ప్రతి విషయంలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కే ప్రాధాన్యతనిచ్చేవారు. ఈ దైవ ఏకత్వ విశ్వాసమే వారిని ప్రపంచపు అన్ని ప్రాంతాలను జయించునట్లు చేసింది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల వారికి ఉన్నటు వంటి ప్రేమ వారి తల్లిదండ్రులు, తోబుట్టువులు మరియు జీవిత భాగస్వాములపై ఉన్నటు వంటి ప్రేమను కూడా మట్టుబెట్టింది. వారు ఒకే ఒక లక్ష్యాన్ని అనుసరించారు, అది తమ అల్లాహ్‌ను సంతోషపెట్టడమే. ఈ కారణంగానే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని గురించి ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు: రజియల్లాహు అన్హుం. 'వారు అన్నింటిపై సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ప్రాధాన్యత ఇచ్చారు, కావున సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కూడ వారికి ప్రాధాన్యత ఇచ్చాడు." అయినప్పటికీ, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు. "తరువాత కాలంలో ముస్లింలు ఈ ప్రామాణికాన్ని కొనసాగించలేక పోయారు. నేడు ఒకవేళ వారికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో అనుబంధం ఉన్నచో అది కేవలం ఊహా జనిత అనుబంధమే. ఊహాజనికముగా వారు గొప్ప అనుబంధాన్ని కల్గి ఉన్నారని చెప్పవచ్చును. మేము అల్లాహ్ తాలాను విశ్వసించుతున్నామనే ఆలోచన వారిలో బలంగా ఉన్నది. దైవ ఏకత్వంపై వారికి విశ్వాసం కూడ ఉన్నది. కాని మనస్సులో మాత్రం లేదు. వారి మనస్సులు మరోవైపు మళ్ళించబడి ఉన్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి వారి ముందు ప్రస్తావించినచో వారి మనస్సులో ఉన్నటు వంటి భావాలు కదలాడుతుంటాయి. (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 23, పేజి 46-47) ఇవన్ని ఉన్నాయి. కాని దైవ ఏకత్వపు ఏ ప్రామణికం మనస్సు నిండా ఉండాలో ఆ ప్రామాణికం మాత్రం వారిలో లేదు.

ఒక జీవిత చరిత్ర రచయిత ఇలా వ్రాశాడు, "నిజానికి, మదీనా దుస్థితి బాధాకరమైనది. అయితే, మక్కాను మదీనాతో పోల్చినప్పుడు, రెండు వైపులా చాలా భిన్నమైన పరిస్థితులలో నష్టపోయారు. (పరిస్థితి విషమంగా ఉన్నందున మదీనా చాలా కష్టాలను ఎదుర్కొంది. మక్కాకు దాని స్వంత కష్టాలు ఉన్నాయి మరియు అవి ప్రమాదంలో ఉన్నాయి. అయినప్పటికీ ఒకదానితో ఒకటి పోల్చినప్పుడు, చాలా తేడా ఉంది. ఆ తేడా ఏమిటి?). మక్కా విగ్రహారాధకులు బలహీనత, వేదన మరియు ఆందోళనతో బదర్‌లో తమ నష్టాన్ని పొందారు. మరోవైపు, ఉహుద్ వద్ద కష్టాలను అనుభవించిన తరువాత, మదీనా ప్రజలు అపూర్వమైన సహనాన్ని,

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

విశ్వాసాన్ని, దృఢత్వాన్ని మరియు ధైర్యాన్ని ప్రదర్శించారు.

ఉహుద్‌లో ముస్లింలు నష్టపోయారు, అయితే వారి ప్రతిస్పందన అసమానమైన సహనం, దృఢత్వం మరియు ధైర్యసాహసాలు ప్రదర్శించడం జరిగింది.

మదీనా సైన్యం ఉహుద్ వద్ద జరిగిన నష్టం దాని నివాసితులలో ఎవరినీ బలహీనంగా, ఆందోళనగా మరియు నిస్సహాయంగా మార్చలేదు. ఉహుద్ యుద్ధంలో తన కొడుకు, భర్త, సోదరుడు మరియు తండ్రిని కోల్పోయిన ముస్లిం మహిళ దీనికి గొప్ప నిదర్శనం. ఆమె దీనితో కలత చెందలేదు, లేదా ఈ నష్టం ఆమె నిరాడంబరతకు కారణం కాలేదు. ఆమె బనూ దినార్ తెగకు చెందిన మహిళ, ఆమె యుద్ధభూమిలోకి అడుగుపెట్టింది మరియు తన సొంత కొడుకు, భర్త, సోదరుడు మరియు తండ్రి రక్తం మడుగులో చంపబడి ఉండడాన్ని చూసింది. అలాంటి పరిస్థితిలో నియంత్రణ కోల్పోవడం సర్వసాధారణం. కాని ఆమె కనీసం బాధపడలేదు మరియు ఆమె తాను కోల్పోయిన నలుగురి కంటే తనకు ప్రియమైన మహోన్నతుని గురించి మాత్రమే అడిగి తెలుసుకుంది. ఆ మహోన్నతుడు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం. వారు (స) క్షేమంగా ఉన్నారని ఆమే తెలుసుకున్నప్పుడు, ఆమె ఇలా వ్యాఖ్యానించింది, 'ఎంత తీవ్రమైన విపత్తు అయినా కూడ హుజూర్ (స) క్షేమము ముందు విలువలేనిదే. (ఘజ్వా ఉహద్, ముహమ్మద్ అహ్మద్ బాషీల్, పేజి 237-238, నఫీస్ అకాడమీ, కరాచి పేజీలు. 237-238) ఇన్షా-అల్లాహ్, తదుపరి జుమా ప్రసంగంలో మిగిలిన అంశాలను ప్రస్తావిస్తాను.

పాలస్తీనియన్ల కోసం ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి సౌలభ్యాన్ని కల్పించుగాకా!. శత్రువులు దుర్బిద్ధి దుష్టత్వముల ద్వారా వారిని నాశనం చేయాలని కంకణం కట్టుకొని కూర్చున్నారు. అగ్ర రాజ్యాలు యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నించే బదులు, యుద్ధ జ్వాలలను పెంచడానికి ప్రయత్నిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు గత సోమవారం కాల్పుల విరమణకు పిలుపునిచ్చారని, ఇప్పుడు రంజాన్‌లోపు కాల్పుల విరమణ జరుగుతుందని, అయితే ఆరు వారాల పాటు తాత్కాలికంగా మాత్రమే కాల్పుల విరమణ అని చెప్పారు. ఇవన్నీ కేవలం ఇజ్రాయెల్‌కు సమయం కల్పించడానికి మాత్రమే. ఈ మధ్య కాలంలో వారు కొంత విశ్రాంతి తీసుకొని, మరల బలాన్ని పుంజుకొని క్రూరత్వాన్ని మళ్లీ ప్రారంభించవచ్చని భావిస్తున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మాత్రమే వాటిని ఆపగలడు. కాబట్టి, మనం ఎక్కువగా దుఆలు చేయాలి.

అదే విధముగా ఏ స్వచ్ఛంద సంస్థల ద్వారా, పాలస్తీనియన్లకు ఆహారం, మందులు లేదా మరే విధమైన సహాయాన్ని అందించడానికి అవకాశం ఉన్నదో ఆయా మార్గాల ద్వారా అహ్మదీయులు సహాయం అందించుటకు ప్రయత్నించాలి. ప్రతి ఒక్కరు తమ తమ పరిధిలలో ఈ అన్యాయాలను అంతం చేయడానికి కృషి చేయాలి. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, మీరు రాజకీయ నాయకులకు లేఖలు రాయండి. అలా చేయడంలో అలసిపోకండి. వాళ్ళు చేసేది తప్పు అని చెప్పాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పాలస్తీనియన్లకు వారి దుఆలను మరియు వారి ఆధ్యాత్మిక పరిస్థితులను మెరుగుపరచడానికి వీలు కల్పించుగాకా!.

ఉక్రెయిన్ మరియు రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధంలో యూరప్ మరియు అమెరికా దేశాలు నేరుగా పాల్గొనబోతున్నాయనే వార్తలు కూడ వస్తున్నాయి. దీని వలన ప్రపంచ యుద్ధం జరిగే ప్రమాదం కూడా పెరుగుతోంది, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రపంచాన్ని వినాశనం నుండి రక్షించాలని మనం ఇందుకై కూడ దుఆలు చేయాలి. ముందుజాగ్రత్త చర్యగా, అణు వికిరణం యొక్క ప్రభావాల నుండి రక్షించడానికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మ గారు తెల్పిన హోమియోపతి నివారణను నేను గతంలో సూచించాను. ఇది జమాత్ హోమియోపతి విభాగంలో పుష్కలంగా అందుబాటులో ఉంది. ప్రతి ఒక్కరూ కనీసం ఈ ఔషధాలలో ప్రతి ఒక్కటి మూడు మూడు మోతాదులలో ఈ కోర్సును పూర్తి చేయాలి. ఇంకా, అహ్మదీయులు తమ ఇళ్లలో రెండు నుండి మూడు నెలల వరకు రేషన్‌లను నిల్వ చేసుకోవాలి, ముఖ్యంగా యుద్ధం యొక్క ప్రభావం ప్రత్యక్షంగా ఉండే ప్రపంచంలోని ప్రాంతాలలో.

యుద్ధం జరగకపోయినా, ఇది లాభదాయకం. ప్రజలు ఇంతకు ముందు చేసుకున్న నిల్వలు, ఈ మధ్య కాలంలో వచ్చిన వివిధ విపత్తుల సమయంలో వారికి సహాయకారిగా ఉపయోగపడ్డాయి మరియు అది వారికి ప్రయోజనకరంగా ఉందని వారు నివేదించారు.

యెమెన్‌లోని అహ్మదీయుల కోసం కూడా దుఆలు చేయండి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి విడుదలకు త్వరగా మార్గాలను సమకూర్చుగాకా!. యెమెన్ సైన్యం లేదా ఒక సమూహం అహ్మదీయ జమాఅత్ సభ్యులు దేశానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నారనే అనుమానాన్ని పెంచుకుంది. వారి అనుమానాలు తొలగిపోతాయి మరియు అహ్మదీయులుత్వరగా విడుదల కావాలని దుఆలు చేయండి.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రపంచానికి బుద్ధిని ప్రసాదించుగాకా!. వారు పురోగతి పేరుతో ప్రపంచపు దుర్గంధాలలో పడకుండా, వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను గుర్తించుదురు గాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముస్లిం దేశాలను న్యాయం మీద స్థాపించి, తద్వారా వారు ఐక్యంగా మారడానికి వీలు కల్పించుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క సందేశాన్ని ప్రతి వ్యక్తికి వ్యాప్తి చేయడానికి కూడా అతను మనకు సహాయం చేయును గాకా!.

ఒక విషాదకరమైన వార్త కూడా ఉన్నది. బహవల్‌పూర్ జిల్లా ఫతా జిల్లా జమాతే అహ్మదీయా చక్ 84 స్థానిక అధ్యక్షుడిగా ఉన్న ఖిజర్ హయాత్ చీమా సాహిబ్ కుమారుడు తాహిర్ ఇక్బాల్ చీమా సాహిబ్ ఇటీవలే అమరుడయ్యాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

తాహిర్ ఇక్బాల్ చీమా సాహిబ్ అమరుడైన ఘటన ఈ విధముగా ఉన్నది. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మార్చి 4న కాల్పులు జరిపారు, ఫలితంగా వారు అమరులైనారు. అమరుడైన సమయానికి, మృతుడి వయస్సు 60 సంవత్సరాలు. మరిన్ని వివరాలు ఏమిటంటే, ఫజర్ నమాజ్ కోసం తాహిర్ ఇక్బాల్ చీమా సాహిబ్, చక్ 84 ఫతా జిల్లా బహవల్‌పూర్ స్థానిక అధ్యక్షుడు తన దినచర్యగా నడకకు బయలుదేరారు. ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అతడిని వెంబడించి కాల్పులు జరిపారు. అతడి తలపై రెండు బుల్లెట్లు దూసుకెళ్లడంతో ఘటనా స్థలంలోనే వీరమరణం పొందాడు. ఘటన అనంతరం దుండగులు పరారయ్యారు. ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు, అయితే, ఇలాంటి విషయాలపై అసలు విచారణ ఎప్పుడూ జరగలేదు. అయినప్పటికీ కేసు నమోదైంది. మరణించిన అమరవీరునికి ఎవరిపైనా శత్రుత్వం, వ్యక్తిగత ద్వేషాలు లేవు. తన ఊరిలోను, చుట్టుపక్కల గ్రామాలలోను మంచి పేరు ప్రఖ్యాతులు పొంది ఎంతో గొప్పవాడిగా పేరు తెచ్చుకున్నాడు. మతపరమైన అంశం తప్ప ఆయన హత్యకు మరే ఇతర కారణం కనిపించడం లేదు.

అమరవీరుడి కుటుంబంలో అహ్మదియ్యత్ అతని ముత్తాత ముహిసిన్ ఖాన్ సాహిబ్ సోదరుడు హజ్రత్ హకీమ్ దిన్ సాహిబ్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సహచరుడు ద్వారా స్థాపించబడింది. 1905లో, అతను చక్ 46 నార్త్ సర్గోధా నుండి ఖాదియన్ వరకు ప్రయాణించాడు, అక్కడ అతను బైఅత్ చేసి, ఆ తర్వాత ఖాదియన్‌లోనే ఉన్నాడు. ఆ తర్వాత అతను తన సోదరులను మరియు అతని కుటుంబ సభ్యులను బైఅత్ చేయమని మరియు అహ్మదీయత్‌లో చేరమని ప్రోత్సహించాడు. దీని ఫలితంగా, అమరవీరుడి ముత్తాత ముహిన్ ఖాన్ సాహిబ్, అతని సోదరులందరితో కలిసి ఒక లేఖ ద్వారా బైఅత్ చేసి, అహ్మదీయత్ జమాఅత్‌లో చేరారు. ఈ కుటుంబం తర్వాత చక్ 84 బహవల్‌పూర్‌కు మారింది. 1964లో, అమరవీరుడు చక్ 84 బహవల్‌పూర్‌లో జన్మించాడు మరియు అక్కడే అతను మెట్రిక్యులేషన్ స్థాయి వరకు విద్యను పొందాడు. అతను వ్యవసాయ వృత్తిని స్వీకరించాడు. అల్లాహ్ తాలా దయతో, అతను వాసియత్ పథకంలో భాగమయ్యాడు. అతను మరణించే సమయంలో అతను తన జమాత్‌కు స్థానిక అధ్యక్షుడిగా పనిచేస్తున్నాడు. దీనికి ముందు, అతను కార్యదర్శి మాల్ మరియు జయీమ్ అన్సరుల్లాగా పని చేసే అవకాశం దక్కింది. అతను క్రమం తప్పకుండా చందాలను

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

చెల్లించేవాడు. అతను నమాజ్‌లు చేయడం మరియు ఉపవాసాలు పాటించడంలో క్రమం తప్పకుండా ఉండేవాడు, అదే సమయంలో తహజ్జుద్ నమాజ్‌ను చాలా శ్రద్ధతో చదివేవారు. ప్రయాణంలో కూడా, అతను ప్రత్యేకంగా నమాజ్‌లు చేసేవాడు. అతను ఖిలాఫత్‌ను ప్రేమించేవాడు. అతను నా జుమా ప్రసంగాలను క్రమం తప్పకుండా వినేవాడు మరియు ఇంట్లో అందరూ కూడా జుమా ప్రసంగాన్ని విన్నారా లేదా అని నిర్ధారించుకునేవాడు. అతని వీరమరణ సమయంలో, అతని అన్ని చందాలు మరియు హిస్సా జైదాద్ చందా కూడ చెల్లించడం పూర్తయ్యాయి. అతను ప్రత్యేకంగా జమాత్ అతిథుల ఆతిథ్యానికి మొగ్గు చూపేవాడు. మరియు వారికి తన సొంత ఇంటి వద్ద ఆతిథ్యం ఇవ్వడానికి ప్రయత్నించేవాడు. మరియు అతిథులను జమాత్ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా వారిని చూసుకునేవాడు. మృతుడు అక్కడి ఖబరస్తాన్‌కు సంబంధించిన పనులను కూడా పర్యవేక్షించాడు. పాకిస్తాన్‌లో సమాధులు మరియు ఖబరస్తాన్ విషయానికి వస్తే చాలా ఇబ్బందులు ఉన్నాయి. ప్రతి రోజు గడిచేకొద్దీ, కొంతమంది దుష్ట వ్యక్తులు లేదా సమూహం మన సభ్యులసమాధుల శిరస్సులను పగలగొడుతున్నారు. అక్కడి ఖబరస్తాన్ వ్యవహారాలపై దృష్టి సారించాడు. అతను సమాధులను పర్యవేక్షించేవాడు మరియు వాటిని కూడా నిర్వహించేవాడు. ఈ రోజుల్లో ఇది పెద్ద పని. అహ్మదీయులు కాని వారితో సహా చాలా మంది ప్రజలు తమ విషయాలను అతని ట్రస్ట్‌కు అప్పగిస్తారు. వారు విశ్వసించే ఏకైక వ్యక్తి అహ్మదీ మాత్రమే, అతను తమ వస్తువులను సరిగ్గా చూసుకుంటాడని తెలుసు, అయినప్పటికీ వారు తమ వ్యతిరేకతను కొనసాగించారు. వారు చేసే పనులు వింతగా ఉంటాయి. ఏది ఏమైనా, అతని ట్రస్ట్‌లో తమ ఆస్తులను ఉంచిన వారు మంచి వ్యక్తులు అయినప్పటికీ, ఇతరులు ఇప్పటికీ అర్థం చేసుకోలేరు.

అతని భార్య కిశ్వర్ నహీద్ సాహిబా ఇలా తెల్పింది, "నా దివంగత భర్త నాతో చాలా ప్రేమగా ఉండేవాడు. ఇంట్లో, అతను నమాజ్‌లు చేసేవారు మరియు ప్రతి ఒక్కరూ జుమా ప్రసంగాన్ని విన్నారా? లేదా? అని సమీక్షించేవారు. అతను ఎల్లప్పుడూ నా బంధువులను తన స్వంత బంధువుల వలే మరియు స్నేహితుల వలె చూసుకునేవాడు.

అమరవీరుడి కుమార్తె మదిహా తాహిర్ ఇలా తెల్పింది, "అతను జమాత్‌కు సేవ చేయడంలో ముందున్నాడు మరియు విధేయత అతని ముఖ్యమైన లక్షణాలలో ఒకటి. ఖిలాఫత్ పట్ల ఆయనకు అత్యంత గౌరవం మరియు భక్తి ఉండేది. అతను నిర్భయ మరియు ధైర్యవంతుడైన అహ్మదీ. అతను ఎల్లప్పుడూ తన పిల్లలను స్నేహితులుగా చూసుకునేవాడు.

బహవల్పూర్ జిల్లాకు చెందిన అమీర్, బహవల్పూర్ జిల్లాలోని మిషనరీ మరియు ఇతర సేవకులు అమరవీరుడి గురించి ఎప్పుడూ గొప్పగా మాట్లాడుతున్నారు. అందరిచేత ప్రేమించబడ్డాడు. అతను మానవత్వానికి సేవ చేయాలనే ఆకాంక్షను నిండి ఉన్నాడు మరియు ఆతిథ్యం అతని ముఖ్యమైన లక్షణాలలో ఒకటి. అతను మర్కజ్ ప్రతినిధులను మరియు జీవిత సమర్పితులను తనవారిగా భావించేవారు.

మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అతని కొడుకులలో ఒకరైన లుక్మాన్ అహ్మద్ తన కుటుంబంతో కలిసి జర్మనీలో నివసిస్తున్నాడు. అతని కుమార్తె మదిహా తాహిర్ ఇక్కడ యు.కేలో ఉంది. ఒక కుమారుడు, సల్మాన్ తాహిర్, అతనితో పాటు రైతుగా కూడా పనిచేశాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అమరవీరుడి స్థాయిని ఉన్నతీకరించి, అతనికి కరుణ మరియు మన్ననలను ప్రసాదించుగాకా!, మరియు అతని మొత్తం కుటుంబానికి సహనాన్ని ప్రసాదించు గాకా! మరియు అతని సద్గుణాల వారసత్వాన్ని కొనసాగించడానికి వారిని అర్హులను చేయుగాకా!. ఇన్షా అల్లాహ్ జుమా నమాజ్ తర్వాత నేను అతని పరోక్ష అంత్యక్రియల ప్రార్థనను చదివిస్తాను.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

అవతరించబోవు మసీహ్ మౌవూద్ మరియు మహ్ది మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి హజ్రత్ ముహ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఈ క్రింది పదాలతో కూడ భవిష్యవాణి చేశారు.

"اِذْ بَعَثَ اللّٰهُ الْمَسِيْحَ ابْنَ مَرْيَمَ فَيَنْزِلُ عِنْدَ الْمَنَارَةِ الْبَيْضَاءِ شَرْقِيَّ دِمَشْقَ"

(సహి ముస్లిం, కితాబుల్ ఫితన్ వ షరాతి స్సఅతి, బాబ్ జికరు ద్దజ్జాల్)

అనగా: అల్లాహ్ తాలా మరియమ్మ కుమారుడైన ఏసును (పోలిన అవతారున్ని అనగా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను) అవతరింపజేయునప్పుడు, వారు దిమష్కస్‌కు తూర్పు దిక్కున ఉన్న ఒక తెల్లటి మినారహ్ వద్ద అవతరించెదరు.

ఈ విషయంలో చరిత్ర చెప్పిన నగ్న సత్యం ఏమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి చేసిన సమయంలో దిమష్కస్‌లోని గాని దాని చుట్టు ప్రక్కల ప్రాంతాలలో గాని ఎక్కడ కూడ ఎలాంటి తెల్లటి మినారులు లేకుండెను. నేడు ఉన్నటు వంటి మినారులు తరువాత కాలంలో నిర్మించబడినవే.

"మినారహ్" అనే పదం "నూర్" అనే పదం నుండి సేకరించ బడింది. "అల్ మనారతుల్ బయిజాఅ" (తెల్లటి మినారహ్) యొక్క భావమేమనగా, ముహమ్మదియ్య సమాజంలో అల్లాహ్ తాలా ఎవరినైతే మసీహ్‌కు ప్రతిరూపంగా అవతరింప జేయునో వారు ఇస్లాం ధర్మము సత్యతను బహిర్గతం చేయుటకు తేటతెల్లనైన మరియు తేజోవంతమైన ఆధారాలతో పంపబడుతారు. వారి తేజోవంతమైన ఆధారాల ముందు కలుషిత ధర్మాల అంధకార ఆధారాలు కనుమరుగైపోవును. కావున హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం (1835-1908) ను అవతరింపజేసి అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన నోటి ద్వారా వెలువడిన ప్రతి అక్షరాన్ని నిజము చేసి చూపినాడని ప్రతి సహృదయుడు సాక్ష్యమిచ్చును. అంతేగాకా హుజూర్ (అ) కలుషిత ధర్మాల అంధకార ఆధారములను ప్రకాశవంతమైన నిదర్శనాల ద్వారా రద్దు చేశారని హుజూర్ (అ) పుస్తకాలు, రచనలు, వ్యాసాలు, ఉపదేశాలు, లేఖలు, ప్రకటనలు సాక్ష్యానిస్తున్నాయి. హుజూర్ (స) భవిష్యవాణిని అలంకార ప్రాయముగా పూర్తి చేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం "మినారహ్‌తుల్ మసీహ్" ని నిర్మించాలని ఒక ప్రణాళికను రూపొందించారు.

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిని పూర్తి చేయుటకు మినారహ్‌ను నిర్మించు ప్రణాళిక:**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖాదియాన్‌లో మినారహ్ నిర్మించాలని ఒక ప్రణాళికను రూపొందిస్తూ ఈ విధముగా తెలిపారు:

(1) ఈ భవిష్యవాణిని పూర్తి చేయడం కొరకు ఇస్లాంలో రెండు సార్లు ప్రయత్నించడం జరిగింది. మొదటి సారిగా హిజ్రి 741 కన్న ముందు దిమష్కస్ నుండి తూర్పు దిశలో తెల్లటి పాలరాతితో ఒక మినారహ్‌ను నిర్మించడం జరిగింది. దిమష్కస్‌కు తూర్పు వైపున జామిఅ అమ్వీకి చెందిన ఒక శాఖ ఉండేది. అక్కడ మినారహ్ నిర్మించడం కోసం కొన్ని లక్షల రూపాయలను అందుకోసం ఖర్చుచేయడం జరిగిందని కూడ చెప్పుకుంటారు. దానిని నిర్మించడంలోని ఉద్దేశం కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిని పూర్తి చేయడమే. కాని తరువాత కాలంలో క్రైస్తవులు ఆ మినారహ్‌ను కాల్చివేశారు. ఆ ఘటన తరువాత హిజ్రి 741వ సం॥లో మరల ఆ మినారహ్‌ను దిమష్కస్‌కు తూర్పు దిశలో నిర్మించుటకు ప్రయత్నించడం జరిగింది. ఈ మినారహ్ నిర్మాణం కోసం కూడ సుమారు ఒక లక్ష రూపాయల వరకు ప్రోగు చేయడం జరిగింది. కాని దేవుని సృష్టి ధర్మం వలన జామిఅ అమ్వి మొత్తం మంటలకు ఆహుతి అయినది. మొత్తానికి రెండవ సారి కూడ ఆ మినారహ్ కాలిపోయింది. అలా రెండు సార్లు ముసల్మానులు ఆ ప్రయత్నంలో విఫలం చెందారు."

(మజ్మూఅ ఇష్తిహారాత్, సంపుటి 3, పుట 315, జులై 1, 1900)

(2) ఈ ప్రయత్నపు ఉద్దేశము ఏమిటనగా, ఏ విధముగానైతే హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఒక అనుచరుడికి కిస్రా యుద్ధ సంపదలో నుండి బంగారపు కడియాలను తొడిగించినట్లుగానే ప్రయత్నించడం జరిగింది. తద్వారా ఒక భవిష్యవాణి పూర్తి గావించబడును"

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3, పుట 316)

**మినారహ్ నిర్మించడానికి గల మూడు ముఖ్య ఉద్దేశాలు:-**

హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారు మినారహ్‌ను నిర్మించడానికి గల కారణాలను మూడు విధాలుగా తెల్పినారు:

(1) ముఅజ్జిన్ ఆ మినారహ్‌పైకి ఎక్కి ప్రతి నమాజ్‌కు నమాజ్ సమయంలో అజాన్ ఇచ్చును. తద్వారా దేవుని పవిత్ర నామము ఎత్తైన ప్రదేశం నుండి రాత్రింభవళు ్ళ ఐదు సార్లు ఇచ్చే అజాన్ నుండి ఐదు సార్లు ప్రచారం జరుగును. మరియు సంక్షిప్త

పదాలలో మానవుడు ఆరాధించుటకు అర్హుడు మరియు శాశ్వతం, సదా ఉండునట్టి దైవం దేవుని మహోన్నతుడైన పరిశుద్ధ ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మార్గదర్శనం చేయువాడే అని, అతడు గాకుండా ఈ భూమ్యాకాశములలో మరెలాంటి దేవుడు లేడని ఐదు పూటలు మన వైపు నుండి పిలుపునివ్వబడుతుంది.
(రుహాని ఖజాయిన్ సంపుటి 16, ఖుత్బా ఇల్హామియా పుట 16)

(2) ఈ మినారహ్ నిర్మాణం యొక్క రెండవ ఉద్దేశం ఏమిటనగా: ఈ మినారహ్‌కు చెందిన ఒక గోడ ఎత్తైన భాగంలో ఒక లాంతరును ఏర్పాటు చేయడం జరుగుతుంది. దాని ఖరీదు సుమారు 100 రూపాయలు లేదా అంతకు మించి ఉండవచ్చును. ఈ వెలుగు మానవ కన్నులకు చాలా దూరం వరకు వెలుగును ప్రసాదించును. (రుహాని ఖజాయిన్ సంపుటి 16, అనుబంధం ఖుత్బా ఇల్హామియా పుట 16).

(3) మూడవ ఉద్దేశం ఏమిటనగా: ఈ మినారహ్ కు చెందిన ఒక గోడ యొక్క ఎత్తైన భాగంలో ఒక గంటను అమర్చడం జరుగుతుంది. దాని విలువ సుమారు నాలుగు వందలు లేదా ఐదు వందల రూపాయలు అవుతుంది. తద్వారా మానవుడు తన సమయాన్ని గుర్తుంచుకోగల్గుతాడు. అలా మానవునికి సమయ పాలన వైపు శ్రద్ధ కల్పించుతుంది. (రుహాని ఖజాయిన్ సంపుటి 16, అనుబంధం ఖుత్బా ఇల్హామియా పుట 16).

### మినారహ్ నిర్మాణం కొరకు ధన సేకరణ:

1900వ సంవత్సరములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మినారతుల్ మసీహ్‌ని నిర్మించాలని ఒక ప్రణాళికను రూపొందించారు. ఆ సమయంలో జమాఅత్ సభ్యుల సంఖ్య చాలా తక్కువగా ఉండెను. మినారతుల్ మసీహ్ నిర్మాణం కొరకు అధిక చందాలు ఇచ్చు స్థోమత కూడ వారికి లేకుండెను. రాకుమారులు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ (ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు) గారు ఇలా తెల్పినారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ ముబారక్‌లో కూర్చొని ఉన్నారు. మినారహ్ నిర్మించాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. మీర్ హస్సామొద్దీన్ సియాల్కోట్ రజి గారు అందుకు గాను 10 వేల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అక్కడ ఉత్పన్నమవుతున్న ప్రశ్న ఏమిటనగా ఈ 10వేల రూపాయలు ఎక్కడి నుండి సేకరించాలి?. ఎందుకనగా ఆ కాలంలో జమాఅత్ సభ్యుల పరిస్థితి చాలా బలహీనముగా ఉన్నది. వారు ఉన్నటు వంటి స్థితిలో మినారహ్ తుల్ మసీహ్ నిర్మాణం కష్టతరముగా కనిపించసాగెను. హుజూర్ అలైహిస్సలాం పదే పదే ఇంతకన్న తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తి అయ్యే మరేదైన ప్రణాళిక ఉన్నచో చూడండి అని ప్రశ్నించసాగారు. చివరికి హుజూర్ అలైహిస్సలాం 10 వేల రూపాయలను 100, 100 రూపాయలలో విభజించారు. ఆ తరువాత జులై 1వ తేది 1900వ సంవత్సరం నాటి ప్రకటనలో మినారహ్ ఖర్చులను సేకరించడం కోసం తమ 101 మంది అనుచరుల పేర్లను ప్రచురిస్తూ చివరికి ఒక్కొక్క రూపాయి చందా చెల్లించుటకు ప్రయత్నించగలరని ప్రోత్సహించారు. ఈ కార్యదీక్షలో ముందుకు వచ్చిన వారి పేర్లను మినారహ్‌పై లిఖించబడును అని నిర్ణయించారు. ఈ ప్రకటన వెలువడగానే హుజూర్ (అ) గారి నలుగురు అనుచరులు మున్షి అబ్దుల్ అజీజ్ ఉజ్లివి గారు, మియాఁ షాది ఖాన్ లక్డి ఫరోష్ సియాల్కొట్ గారు, మౌల్వీ ముహమ్మద్ అలీ ఎం. ఏ గారు, షేక్ నియాజ్ అహ్మద్ తాజీర్ వజీరాబాద్ గారు హుజూర్ (అ) నిబంధనల మేరకు చందాను చెల్లించారు. వారిలో ముందుగా ఇద్దరు అనుచరులు ప్రస్తావన తదుపరి ప్రకటన ప్రారంభములోనే ఎంతో ప్రశంసిస్తూ చేశారు. వారి త్యాగస్ఫూర్తిని చూసి జమాఅత్ సభ్యులు ఈర్ష్య పడుదరని కూడ తెలిపారు. హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ (రజియల్లాహ్ అన్హా) గారు మినారహ్ నిర్మాణం కొరకు ఒక 1000 రూపాయలు చందాను చెల్లించుటకు వాగ్ధానం వ్రాయించారు. ఆపై డిల్లి లో ఉన్నటు వంటి తమ ఒక భవనాన్ని విక్రయించి ఆ వాగ్ధానాన్ని చెల్లించారు. దివి: 13, జిల్ హజ్జా 1320 హిజ్రి సం॥నాడు అనగా మార్చి 13, 1903వ తేది శుక్రవారం రోజున మినారహ్ తుల్ మసీహ్‌కి శంఖుస్థాపన చేశారు. ఆ రోజు జుమా నమాజ్ తరువాత హకీం ఫజ్‌లే ఇలాహి లాహోర్ గారు, మిర్జా ఖుదాభక్ష్ గారు, షేక్ మౌలా భక్ష్ గారు, ఖాజి జియాఉద్దీన్ గారు మొ॥ వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తో మినారహ్ తుల్ మసీహ్ శంఖుస్థాపన క్రమంలో మొదటి ఇటుక హుజూర్ (అ) పెట్టినచో బాగుంటుందని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (అ) ఈ రోజు మినారహ్‌తుల్ మసీహ్‌కు శంఖుస్థాపన చేయాలనే విషయం నాకు తెలియనే తెలియదు. కావున మీరు ఒక ఇటుకను తీసుక రండి నేను దానిపై దుఆ చేస్తాను, ఆ తరువాత నేను చెప్పిన చోట దానిని పెట్టి రండి అని సూచించారు. కావున హకీం ఫజలే ఇలాహి గారు ఒక ఇటుకను తీసుకరాగా, హుజూర్ (అ) ఆ ఇటుకను తమ తొడపై పెట్టుకొని చాలా సేపు దుఆ చేశారు. దుఆ తరువాత ఆ ఇటుకపై ఊదినారు. ఆపై ఈ ఇటుకను తీసుకొని వెళ్ళి ఇప్పుడు ఉన్నటు వంటి మినారతుల్ మసీహ్ కి పశ్చిమ భాగంలో పునాది రాయిగా పెట్టమని ఆదేశించారు. కావున ఆ క్రమంలో హకీం గారు మరియు ఇతర అనుచరులు కలసి ఆ ఇటుకను తీసుకొని మస్జిద్ అఖ్సా వైపు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో మౌల్వీ అబ్దుల్ కరీం రజి గారు నమాజ్ చదివించి తిరిగి వస్తూ కనిపించారు. మౌల్వీ గారు జుమా నమాజ్ తరువాత కూడ చాలా సమయం వరకు మస్జిద్అఖ్సాలోనే కూర్చొని ఉండేవారు. విజ్ఞానం, వివేకంలతో కూడిన సమావేశం ఏర్పడేది. ఆ సమావేశంలో బయటి నుండి వచ్చిన ప్రజలు మౌల్వీ గారి చుట్టు కూర్చునేవారు. అలా వారితో ప్రయోజనం పొందేవారు. కావున ఆ రోజు కూడ వారు తమ అలవాటు ప్రకారం ఆలస్యముగా వస్తున్నారు. మార్గం మధ్యలో వారికి ఈ విషయం తెలియగానే వారికి దు:ఖం వచ్చింది. ఆ ఇటుకను తీసుకొని తమ చాతికి అంటిపెట్టుకొని చాలా సమయం వరకు దుఆ చేశారు. ఆపై ఇలా అన్నారు: ఈ పని దేవదూతలు సాక్షిగా చేయాలనే ఆకాంక్ష (కోరిక) నాకు ఉన్నది. చివరికి ఆ ఇటుకను ఫజల్ దీన్ అహ్మదీ మేస్త్రి పునాది పశ్చిమ దిశలో పెట్టినారు. హజ్రత్ మీర్ నాసిర్ నవాబ్ రజి గారు ఆ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా వ్యవహరించ బడ్డారు.

మినారహ్ తుల్ మసీహ్ పునాది చాలా లోతుగా విశాలంగా కాంక్రిట్ ద్వారా పటిష్టముగా నిర్మిస్తూ పైకి వరకు తీసుకరావడం జరిగింది.

### మినారహ్ నిర్మాణాన్ని నిలిపి వేయుటకు అహ్మదియ్య వ్యతిరేకులు ప్రభుత్వ అధికారులకు అప్పీలు చేశారు:

ప్రారంభం నుండే ఖాదియాన్‌లో ఉన్నటు వంటి ఆర్య సమాజికులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇస్లాంకు సేవ చేస్తున్నందుకు హుజూర్ (అ)ను వ్యతిరేకించేవారు. కొన్ని సందర్భాలలో పండిత్ ఖడక్ సింగ్‌ను అమృతసర్ నుండి ఖాదియాన్‌కు పిలిపించేవారు. ఆపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వాగ్వివాధమునకు పిలిచేవారు. ఆ తరువాత ఇస్లాం మరియు హజ్రత్ మసీహ్ మౌఔవూద్ అలైహిస్సలాం ను దూషించుటకు షుబ్ చింతక్ అనే పత్రికను కూడ ప్రారంభించారు.

మినారహ్ తుల్ మసీహ్ శంఖుస్థాపన చేయగానే ఈ బృందమే తీవ్రముగా వ్యతిరేకించసాగింది. ఆ నిర్మాణంను అడ్డుకోవడానికి ప్రభుత్వ ఉన్నత అధికారుల వరకు ఫిర్యాదును కూడ చేశారు. జిల్లా అధికారులు ఈ విషయంను పరిశీలించుటకు మే 8, 1903వ తేదిన బటాల తహసిల్దార్‌ను ఖాదియాన్‌కు పంపించారు. ఆ అధికారి ఖాదియాన్ చేరుకునే సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలి నడక కోసం బయటకి వెళ్ళారు. సుమారు అర గంట తరువాత హుజూర్ అలైహిస్సలాం తిరిగి వచ్చారు. ఆ తరువాత ఈ క్రింది ప్రశ్నలు సమాధానల పరంపర కొనసాగింది.

తహసిల్దార్: ఈ మినారహ్‌ను ఎందుకు నిర్మిస్తున్నారు?.

హుజూర్ (అ) : (1) ఈ మినారహ్ నిర్మించుటలో గల ప్రయోజనం ఏమిటనగా దీనిపైకి ఎక్కి దేవుని పేరును ఉచ్చరించడం జరుగుతుంది. ఎక్కడైతే దేవుని నామమును ఉచ్చరించబడునో అక్కడి ప్రాంతాలు పవిత్రమగును.

(2) ఈ మినారహ్ పై ఒక లాంతార్‌ను ఏర్పాటు చేయబడును. తద్వారా దూర దూర ప్రాంతాల వరకు వెలుగులు చేరుకొనును.

(3) ఈ మినారహ్ పై ఒక గంటను ఏర్పాటు చేయబడును.

(4) ఒకవేళ ఈ మినారహ్ వలన పొరుగు వారికి చాటు ఉండ దని భావించినచో అది తప్పుడు భావన అవుతుంది. మా ఇంటి ముందే డిప్టి శంకర్ దాస్ గారి ఎత్తైన భవనం ఉన్నది. దాని పైకి ఎవరైన ఎక్కి చూసినచో మా ఇంట్లో వారందరు స్పష్టముగా కనిపిస్తారు. అందుకని ఆ భవనాన్ని కూల్చివేయమని మేము ఏమైన ఫిర్యాదు చేశామా?. మేము చాటుగా ఏర్పాటు చేసుకోవాలి అని సమాధానాలు ఇచ్చారు.

హజ్రత్ హాఫిజ్ రోషన్ అలీ రజియల్లాహు అన్హు గారు ఈ విధముగా తెలిపారు: మినారహ్‌తుల్‌మసీహ్ నిర్మాణం ప్రారంభించగానే ఖాదియాన్‌కు చెందిన ప్రజలు ప్రభుత్వ అధికారులకు ఆ మినారహ్ నిర్మించినచో మా గృహాల చాటుతనం కనుమరుగు అవుతుంది. కావున దానిని నిల్పివేయాలని ప్రభుత్వ ఉన్నత అధికారులకు ఫిర్యాధులు చేశారు. కావున ఆ క్రమంలో ప్రభుత్వం తరుపున ఒక డిప్టి అధికారి ఖాదియాన్‌కు వచ్చాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని మస్జిద్ ముబారక్‌కు ప్రక్కన ఉన్నటు వంటి గది (బైతుల్ ఫికర్)లో కలిసారు. ఆ సమయంలో ఫిర్యాదు చేసిన ఖాదియాన్ సభ్యులుకూడ వారితో ఉన్నారు. హుజూర్ (అ)తో డిప్టి గారు సంభాషించారు. ఆ సంభాషణల పరంలో హుజూర్ (అ) డిప్టి గారిని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు:- ఇక్కడ బుడామిల్ కూర్చొని ఉన్నాడు. మీరు వీరినే అడిగి

తెలుసుకోండి. బాల్యం నుండి నేటి వరకు వీరికి ఏదైన ప్రయోజనంను చేకూర్చు సమయం వచ్చినచో నేను వారికి ప్రయోజనం చేకూర్చడంలో ఎప్పుడైన ఆలస్యం చేశానా?. మరల వారినే అడగండి. నాకు నష్టాన్ని కల్గించు సమయం వచ్చినప్పుడు వారు నాకు నష్టం చేయకుండా ఎప్పుడైనా ఉన్నారా?. హాఫిజ్ గారు మరల ఇలా తెలిపారు: ఆ సమయంలో బుదామిల్ సిగ్గుతో తల దించుకొని కూర్చున్నాడు. అతని ముఖము తెల్లబడి పోయింది. అతడు ఒక్క పదాన్ని కూడ మాట్లాడలేదు. ” (సీరతుల్ మహ్ది, సంపుటి 1, పుట 138, రివాయత్ సంఖ్య 148).

చివరికి ఈ వ్యాజ్యము గుర్దాస్‌పూర్‌కు చెందిన బహాదుర్ డిప్టి కమీష్నర్ వద్దకు చేరింది. అక్కడ వెలువడిన తీర్పు ఈ విధముగా ఉన్నది.

అధికార సమావేశ ప్రతులు :సి, ఎం, డాలిస్ గారు, బహాదుర్ డిప్టి కమీష్నర్ బహాదుర్, జిల్లా గుర్దాస్ పూర్.

తీర్పు: మే 13, 1903, వాజ్య సంఖ్య 4-17.

మినారతుల్ మసీహ్ ఖాదియాన్ నిర్మాణం మరియు అందుకు వ్యతిరేకం కొందరు ఖాదియాన్ వాస్తవ్యులు. ప్రస్తుతం వారి శాంతికి భంగం కల్గునట్టి ఏ ఆధారము నిరూపితం కానందున ఈ వాజ్యమును కొట్టివేయడం జరుగుతుంది.

(అల్ హకమ్, 10, జూన్ 1903, పుట 4-10)

ఈ తీర్పు వెలువడడంతో అహ్మదియ్య వ్యతిరేకుల పన్నాగం నీరు కారిపోయింది. అల్ హందులిల్లాహ్ అలా జాలిక్.

**ఆర్థిక సమస్యల వలన మినారతుల్ మసీహ్ నిర్మాణంలో ఆలస్యం:-**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవాదేశం మేరకు మినారతుల్ మసీహ్‌ని నిర్మించు కార్యక్రమమును చేపట్టినారు. కాని కొన్ని సమస్యల వలన ఆ నిర్మాణంను నిలిపివేయవలసి వచ్చింది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు గారి ఉల్లేఖనం ప్రకారం మినారతుల్ మసీహ్ నిర్మాణం (ఆర్థిక సమస్యలు) నిలిపి వేసినప్పుడు ఒక వ్యక్తి హుజూర్ ఈ మినారహ్ నిర్మాణం ఎప్పుడు పూర్తి చేయబడుతుందని ప్రశ్నించారు. అందుకు హుజూర్ అ ఒకవేళ అన్ని పనులు మేమే పూర్తి చేసినచో తరువాత వచ్చే వారికి పుణ్య ఫలము పొందు మార్గాలు ఏమి ఉంటాయి? అని సమాధానం ఇచ్చారు. కావున హుజూర్ అలైహిస్సలాం జీవితంలో మినారహ్‌తుల్ మసీహ్ నిర్మాణం మస్జిద్ పై భాగానికి 6 ఫీట్ల ఎత్తు వరకు వచ్చి ఆగిపోయింది.

**మినారహ్‌తుల్ మసీహ్ నిర్మాణం పూర్తి:**

అల్లాహ్ తాలా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజిను మార్చి 14, 1914న ఖలీఫాగా నియమించాడు. ఈ బాధ్యతను చేపట్టిన కొన్ని నెలల తరువాత 27నవంబర్, 1914న మినారహ్‌తుల్ మసీహ్ నిర్మాణ కార్యక్రమమును తమ శుభప్రదమైన హస్తాలతో మరల ఇటుకను ప్రతిష్టిస్తూ రెండవ సారి ప్రారంభించారు. ఈ సారి నిర్మాణ బాధ్యతలను , పర్యవేక్షణ బాధ్యతలను ఖాజి అబ్దుర్రహీమ్ భట్టి గారికి అప్పగించడం జరిగింది. ఇందుకోసం అజ్మీర్ నుండి చాలా శ్రేష్టమైన తెల్లటి పాలరాతిని తెప్పించడం జరిగింది. చివరికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తతత్వ నిదర్శనం యొక్క గొప్ప సంకేతం డిసంబర్ 1915 వరకు పూర్తి చేసుకున్నది. ఈ అందమైన, అకర్షమైన, చూడచక్కని మినారహ్ (నిర్మాణ పరంగా చాలా గొప్ప శైలిని కల్గి యున్నది) 105 ఫీట్ల ఎత్తు గలదు. అది 3 అంతస్థులలో, ఒక గోపరంను కల్గి 92 మెట్లను కల్గి యున్నది.

**అల్లాహ్ తఅలా వైపు నుండి మినారహ్‌తుల్ మసీహ్ సంరక్షణ మరియు పరిశుభ్రత:**

గత 100 సంవత్సరాలుగా ఎన్నో భూకంపాలు, తూఫాన్‌లు వంటి ఆపదలు వచ్చాయి. కాని అల్లాహ్ తాలా వాటి నుండి మినారతుల్ మసీహ్‌ని కాపాడినాడు. దివి 8 అక్టోబర్ 2005న సుమార్ 9 గంటల 15 నిమిషాలకు భయంకరమైన భూకంపం వచ్చినది. ఆ సమయంలో ఈ భవదీయుడు మినారతుల్ మసీహ్‌కి తూర్పు దిశలో ఉన్నటు వంటి సదర్ అంజుమన్ అహ్మదియ్య పురాతన కార్యాలయపు ప్రాంగణంలో దక్షిణ దిశలో పూర్తిగా మినారతుల్ మసీహ్ క్రింద నిలబడి యున్నాడు. మినారతుల్ మసీహ్ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అన్ని భవనాలు ఊగిపోసాగాయి, కాని మినారతుల్ మసీహ్ ఊగుతూ కనిపించలేదు. ఆ భూకంపం ఈ దేవుని నిదర్శనానికి నష్టం కల్గించ కుండా ఉండుటకు దేవుని హస్తములు దానిని పట్టుకొని ఉన్నట్లు అనిపించసాగింది.

ఖాదియాన్‌లో ఉన్నటు వంటి సహృదయ హిందు, సిక్కు సోదరులు కూడ మినారహ్‌తుల్ మసీహ్ శుభముల వలనే వారు కూడ అన్ని రకాల ఆపదల నుండి కాపాడబడుచున్నట్లుగా నిస్సంకోచంగా వ్యక్త పరుస్తూంటారు. అలా వ్యక్తపర్చువారిలో హకీం సూరన్ సింగ్, గ్యాని లాబ్ సింగ్‌లు చాలా ప్రత్యేకం. ప్రస్తుతం వారు మృతి చెందారు.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పక్షంలో వ్యాకరణ మరియు ధార్మిక చర్చల విషయంలో దైవ సాహాయ సహకారముల విశ్వాస భరిత ఘటనలు:

హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ సియల్కోటి రజియల్లాహు అన్‌హు తమ పుస్తకం “ సీరత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ ” లో హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్‌మూద్ అహ్మద్ అల్ ముస్లేహ్ మౌవూద్ రజి బాల్యంను గూర్చి ఒక అద్భుత ఘటనను రాసారు.

“ మహమూద్ 4 సంవత్సరాల వయస్సుకు చేరుకున్నాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అలవాటు ప్రకారం లోపల కూర్చొని ఉన్నారు. మియాఁ మహ్‌మూద్ ఒక దీపం ఒత్తిని తీసుకవచ్చి ఆడుకుంటున్నారు, వారితో పాటు ఇతర పిల్లలు కూడ ఉన్నారు. ముందుగా కొద్ది సేపు అందరు కలసి ఆడుకోసాగారు, ఆ తరువాత పరస్పరం గొడవపడ్డారు. ఆ తరువాత మనస్సుకు నచ్చినట్లుగా వ్యవహరించసాగారు. ఆ క్రమంలో హుజూర్ (అ) రచన ప్రతులకు నిప్పు అంటుకొంది. ఆ మంటను చూసి ఆనందించసాగెను. చపట్లు కొట్టసాగెను. హుజూర్ (అ) రచనలో నిమగ్నమై ఉన్నారు. కనీసం ఏం జరుగుతుందో చూడడానికి కూడ తల ఎత్తలేదు. అంతలోనే మంటలు ఆరిపోయాయి. విలువైన ప్రతులు కాలి బుడిదాగా మారిపోయాయి. హుజూర్ (అ) ఇతర కార్యము పిల్లలను తమ వైపు ఆకర్షింపజేసింది. హుజూర్ (అ) గారు వ్యాస పూర్వ పదాలు పరిశీలించుటకు ప్రతులను చూడసాగారు. ఎక్కడ కనిపించక పోయేసరికి ప్రతులను గూర్చి అడుగగా, మౌనాన్ని ప్రదర్శించారు. ఎవరిని అడిగిన కూడ అందరు భయపడేవారు, కాని ఒక బాలుడు మాత్రం ఆ ప్రతులను మియాఁ గారు కాల్చివేశారు అని సమాధానం ఇచ్చాడు. మహిళలు, పిల్లలు, కుటుంబ సభ్యులందరు ఇప్పుడు ఏం జరుగుతుందో అని ఆందోళన చెందసాగారు. .. కాని హుజూర్ (అ) చిరునవ్వును చిందిస్తూ మంచియే జరిగింది అని అన్నారు. ఇందులో కూడ అల్లాహ్ తాలా ఏదో ఆంతర్యమును దాచి పెట్టాడు. ఇకపై దేవుడు ఆశించినచో ఇంతకన్న మంచి వ్యాసాన్ని రచించు అవకాశంను కల్పించును అని అన్నారు. ” (సీరత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పుట 23, ప్రచురణ కెనడా).

ఈ ఘటన ద్వారా సయ్యదినా హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారి అత్యంత అందమైన క్షమాగుణం తెలియడమే గాకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచించిన రచనల విజ్ఞానం దేవుని ప్రత్యేక అనుగ్రహంతో అనుగ్రహించబడిందని అర్థమవుతుంది. హుజూర్ (అ) అవతరించిన కాలంలో ఇస్లాం ధర్మము ఇస్లాం వ్యతిరేక శక్తుల ఆరోపణలు, దాడులకు గురి అయ్యేది. ప్రత్యేకించి క్రైస్తవులు మరియు ఆర్యులు చాలా దారుణమైన దూషణలతో ఇస్లాంకు వ్యతిరేకముగా ప్రచరణలు చేసేవారు. ఆయా పరిస్థితులను చూసి హుజూర్ (అ) మనస్సు చలించిపోయేది. వారి ఆవేదనను వారు చేసే దుఆల ద్వారా అంచన వేసుకోవచ్చును. తమ దైవ సన్నిధిలో హుజూర్ (అ) ఈ విధముగా దుఆ చేసేవారు: ఓ దేవుడా! వారి హృదయాలలో నీ తేజస్సును కల్గించునట్టి మరియు విషాన్ని హరించునట్టి ప్రత్యేకత గల పదాలను, ఉపన్యాసాలను, దైవవాణులను నాకు అందించుము.” (షహాదుతుల్ ఖుర్‌ఆన్, రుహాని ఖజాయిన్ 6, పుట 398)

అల్లాహ్ తాలా హుజూర్ (అ) దుఆలను ఆమోదించాడు. హుజూర్ (అ) ఆవేదనను ఆలకించాడు. ఇస్లాం వ్యతిరేక శక్తుల ఆరోపణలను ఖండించుటకు కావలసిన అరబి, ఫార్సి, ఉర్దూ భాషలలో హుజూర్ (అ)కు ప్రత్యేక నైపుణ్యాన్ని అందించాడు. తద్వారా వ్యతిరేకులను కూడ తమ విధేయులుగా మల్చునట్టు చేసెను. అంతేగాకా ఎలాంటి వ్యాసం వ్రాయాలన్నా, ఎంతో సులువుగా ఆధారాలతో, ఆమోధయోగ్యముగా వ్రాసేవారు. వారు ఏ భాషలో వ్రాసిన ఆ భాష పదాలు ఆయా చోట్ల ముత్యాల వలే సమకూర్చబడేవి. హుజూర్ (అ) వ్యాకరణ అంశంలో దేవుని సహాయ సహకారములను గూర్చి ఇలా తెల్పుచున్నారు:

“ నేను ప్రత్యేకంగాదేవుని ప్రత్యేక సంకేతమును వ్యాకరణ విషయంలో కూడ చూశాను. ఎందుకనగా నేను అరబిలో గాని ఉర్దూలో గాని ఏదేని రచన చేసినచో ఆ సమయంలో ఎవరో నాకు అంతర్గతముగా నేర్పుతున్నట్లుగా అనిపించేది. ఎల్లప్పుడు నా రచనలను అవి అరబికి చెందినవే అయినను లేదా ఉర్దూ ఫార్సికే చెందినవే అయినను అవి రెండు విభాగాలలో విభజించబడ్డాయి. (1) ఎంతో సులువుగా ఆ అంశంకు చెందిన పదాలు, భావాలు నా ముందుకు వస్తాయి. వాటిని నేను వ్రాస్తుంటాను. ఆ రచనలలో నాకు ఎలాంటి సమస్య ఏర్పడదు. ... (2) రెండవ భాగములో నా రచనలు ప్రత్యేక దైవాదేశం మేరకు రచించబడుతాయి. వాటిని నేను ప్రారంభించినప్పుడు ఉదా॥ నేను ఒక అరబీ వాక్యమును రచించినచో అందుకు కొన్ని పదాల అమరిక అవసరం వచ్చును. కాని అవి నాకు తెలిసి ఉండవు. అప్పుడు

అల్లాహ్ తాలా నాకు తన దైవవాణి ద్వారా మార్గదర్శనం చేస్తుంటాడు. అలా ఆ పదాలు నిరంతర దైవవాణి వలే పరిశుద్ధ ఆత్మ నా మదిలో సృష్టిస్తుంటాడు. అవి ఉచ్చరించబడుతాయి. .. ఉదా॥ అరబి రచనల భాగంగానే నాకు ఒక పద అవశ్యకత ఎదురైనది. ఆ పదం ఇంచుమించుగా సభ్యులను పోలిన అనువాదంను కల్గియుండెను. కాని నాకు ఆ పదం గుర్తుకు రావడం లేదు. మరోవైపు రచన క్రమము ఆ పదాన్ని కోరుతుంది. అంతలోనే నా మదిలో నిరంతర దైవవాణి వలే జఫఫ్ అనే పదం వేయబడింది. దాని అర్థం కూడ సభ్యులను పోలి యున్నది. లేదా కొన్ని సందర్భాలలో ధు:ఖం మరియు బాధతో మౌనంగా ఉండిపోవడం అనే అర్థం వచ్చునట్టి పదం కావలసి యుండెను. కాని నాకు ఆ పదం గుర్తుకు రావడం లేదు. అందుకు అల్లాహ్ తాలా నా మదిలో దైవ వాణి ద్వారా వజూమ్ అనే పదాన్ని వేసినాడు. అలానే అరబి వాక్యములను కూడ అందించేవాడు. అరబి రచనల సమయంలో సిద్ధముగా ఉన్నటు వంటి వందలాది వాక్యములను దైవవాణి ద్వారా అందించాడు. కొన్ని సందార్భలలో దేవదూతలు ఒక తెల్లటి కాగితంపై వ్రాసి చూపించేవారు. కొన్ని సందర్భాలలో ఖుర్ఆన్ వాక్యములు కూడ నేర్పించబడేవి. లేదా వాటిని పోలిన వాక్యాలను నేర్పించేవాడు. ... ఈ రహస్యం వలనే నేను ఈ ప్రపంచాన్ని అనర్గళమైన అరబి భాషలో విశ్లేషణలు చేయుటకు నేను ప్రపంచీకులను ఆహ్వానిస్తున్నాను. అలా కానిచో మానవుని లెక్క ఎంత?. ఆధామ్ కుమారులు ఏ వాస్తవ అహం, గర్వంతో ఒక ప్రపంచాన్ని పోటికి పిలువగలరు. " (నుజూలే మసీహ్, రు ఖ 18, పుట 434-436).

**నాటి కాలపు పండితులను కూడ రచన పోటికి ఆహ్వానించడం, మరియు వైభవోపేతమైన దైవ సహాయ సహకారముల దృశ్యం.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లుధియానా నుండి 26 మార్చి 1891న ఒక ప్రకటన ద్వారా ధార్మిక పండితులందరికి రచన పోటికి అహ్వానించారు. అందులో ఇలా వ్రాసారు: అల్లాహ్ మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలకు వ్యతిరేకముగా నా వాగ్దానం లేదు. ఒకవేళ మీరు సమయాన్ని ప్రాంతాన్ని నిర్ణయించినచో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి అందులో రచనా పోటీలో పాల్గొననిచో మీరు దేవుని మరియు దేవుని పవిత్ర దాసుల దృష్టిలో వ్యతిరేకులుగా నిలుస్తారు అని ప్రకటించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ప్రకటనకు ఎవరు కూడ ముందుకు రాలేదు. కాని మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ మాత్రం మిర్జా సాహెబ్ తనతో పోటి పడినచో బాగుంటుంది అని ప్రచారం చేయసాగెను. ఇది రచనల పోటి. జులై 20 నుండి జులై 29 1891 వరకు ఈ పోటి కొనసాగింది. హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీల మధ్య పోటి ప్రారంభమైనది. ఈ పోటి కూడ లిఖిత పూర్వకముగానే కొనసాగుచున్నది. జులై 20 నుండి 29, 1891 వరకు కొనసాగింది. అనగా 10 రోజుల పాటు. ఈ పోటిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బుఖారి షరీఫ్‌ను ఆధారం చేసుకొని రచనలు చేసేవారు. వ్యాసం సిద్ధం కాగానే చదివి వినిపించేవారు. అని ప్రత్యర్థి నుండి చాలా కష్టముగా వ్యాసం సిద్ధం అయ్యేది. చాలా కష్టముగా మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ తమ వ్యాసంను చదివి వినిపించేవారు.

ఒక అద్భుతం: (హజ్రత్ పీర్ సిరాజుల్ హఖ్ గారు ఇలా తెల్పినారు) ఆ పోటిలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ బుఖారి కి చెందిన ఒక ఆధారమును చూపించమని పట్టుబట్టినాడు. ఆ సమయంలో ఆ ఆధారము హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఎక్కడ ఉన్నదో గుర్తుకు రాలేదు. హుజూర్ (అ) అనుచరులలో కూడ ఎవరికి కూడ గుర్తుకు లేదు. అయినా కూడ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బుఖారి పుస్తకంను తెప్పించి అందులోని పుటలను తిరిగి వేయడం ప్రారంభించారు. త్వర త్వరగా అందులోని పుటలను తిరిగి వేయసాగారు. చివరికి ఒక చోట హుజూర్ (అ) ఆగిపోయారు. చూడుము ఇక్కడ ఉన్నది అని అన్నారు. ఇదెలా సాధ్యమైందని ప్రేక్షకులందరు ఆశ్చర్యపోయారు. ఎవరో ఒకరు ఈ విషయంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి అడిగి తెలుసుకోగా, హుజూర్ (అ) ఇలా తెల్పినారు: నేను పుస్తకాన్ని చేతులోకి తీసుకొని పుటలను తిరిగి వేస్తుండగా నాకు పుస్తకంలోని పుటలన్ని ఖాళీగా కనిపించసాగాయి. వాటిపై ఏమి వ్రాయబడలేదు. అందుకే నేను వాటిని త్వరత్వరగా త్రిప్పివేశాను. చివరికి ఒక పుటలో ఏదో వ్రాసి ఉన్నట్లు నాకు కనిపించినది. కావున నాకు అవసరం ఉన్న ఆధారమే ఇది అని నేను అర్థం చేసుకున్నాను. మొత్తానికి అల్లాహ్ తాలా అద్భుతాన్ని చేస్తూ ఆధారము ఉన్న ఒక్క పుటను గాకుండా మిగిలిన పుటలను ఖాళీగా కనిపించునట్లు చేశాడు. (తారీఖే అహ్మదియ్యద్ సంపుటి 1, పుట 408).

ఈ పోటిలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ ఎన్నో తెలివి తేటలు ప్రదర్శించాడు. కాని అవన్నియు తిరిగి అతనిపైనే పడ్డాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతనిని ఖుర్ఆన్ కరీం వైపు తీసుకొని వస్తుండగా అతడు మాత్రం తనను తాను కాపాడుకోవడం కోసం హదీస్‌లను ఆశ్రయించేవాడు. మసీహ్ మరణంపై చర్చలు జరుగవలసి యుండెను. కాని అతడు ఈ అంశంను కూడ చర్చించ కుండా తప్పించుకున్నాడు. చివరి రోజు హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం తమ వ్యాసంను చదివి వినిపించుచుండగా మౌల్వీ గారి ముఖము నల్లబడిపోయింది. పైగా వర్ణించలేని ఆందోళనకు గురైనారు. ఎంతగా స్పృహ తప్పినాడనగా, నోట్ చేసుకోవడానికి పెన్నును చేత పట్టుకోగా, ఏమి చేయాలో తెలియని స్థితిలో పెన్నును నేలకు కొట్టేవాడు. ఫలితముగా సిరా అలాగే ఉన్నప్పటికి కొన్ని సార్లు పెన్ను నేలపై పడినందునే పెన్ను మాత్రం విరిగిపోయింది. చివరికి ఈ హదీస్ వద్దకు వచ్చినప్పుడు అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఖుర్ఆన్‌కు వ్యతిరేకముగా ఉన్నటు వంటి హదీస్‌లను వదిలి పెట్టవచ్చును. ఆ సమయంలో ఖుర్ఆన్‌ను ప్రామాణికముగా తీసుకోవచ్చును. ఈ హదీస్‌ను చదివి వినిపించగా మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ చాలా కోపం వచ్చింది. ఈ హదీస్ బుఖారిలో లేదు అని వాదించ సాగాడు. ఒకవేళ బుఖారిలో ఈ హదీస్ ఉన్నచో నా ఇద్దరు భార్యలకు తలాక్ అని ఒట్టు పెట్టినాడు. అతని నోటి నుండి తలాక్ పదాలు వినగానే ప్రజలందరు నవ్వడం మొదలు పెట్టారు. మరోవైపు మౌల్వీ సాహెబ్ గారికి ఏమి చేయాలో తెలియక సిగ్గుతో తల దించుకున్నాడు. ఆ తరువాత చాలా రోజుల వరకు మౌల్వీ సాహెబ్ ప్రజలతో నా భార్యకు తలాక్‌లు ఇవ్వలేదు. నా భార్యకు తలాక్‌లు ఇవ్వలేదు, నేను అసలు తలాక్ పేరే ఎత్తలేదు, అని సమాధానం ఇస్తూ వచ్చాడు. ముందుగా కేవలం కొంత మందికే ఆ విషయం గురించి తెలిసింది, కాని ఇతడు మాత్రం వేలాది మందికి అడుగకుండానే చెప్తుకొచ్చాడు. కొన్ని నెలల తరువాత ఈ వాగ్వివాదం ప్రచురించ బడింది. డిల్లీలో ఒక జల్సా ఏర్పాటు చేయడం జరిగింది. అందులో పాల్గొన్న అనేక మంది ధార్మిక పండితులు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీతో " నీవు లుధియానాలో మిర్జా సాహెబ్‌తో చర్చలు జరిపినప్పుడు ఏం చేశావు?. ఏం చేసి చూపించావు. నీవు అసలు వాగ్వివాదమే చేయలేదు" అని హెచ్చరించారు. అందుకు బటాల్వీ గారు " అసలు వాగ్వివాదం ఎలా చేస్తారో నాకు తెలియనే తెలియదు" అని సమాధానం ఇచ్చాడు. ఖుర్ఆన్ కరీంలో మసీహ్ సజీవంగా ఉన్నట్లుగా గాని లేదా ఆకాశం వైపు ఎత్తుకోబడినట్లుగా గాని ఎక్కడ ప్రస్తావించ బడలేదు. హదీస్‌లలో కేవలం అవతరణ గూర్చి మాత్రమే ప్రస్తావన గలదు. నేను మిర్జా గారిని హదీస్‌ల వైపు తీసుకవస్తుండగా వారు నన్ను ఖుర్ఆన్ వైపు తీసుకవెళు ్ళచున్నారు. (పుట 410)

**వ్యాకరణములో అద్భుతమైన గొప్ప సంకేతము:**

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ వాగ్దానంను గూర్చి తెలియపర్చుటకు మరియు ప్రచారం చేయుటకు డిల్లికి కూడ వెళ్ళారు. సెప్టెంబర్ 29, 1891నాడు దిల్లి చేరుకున్నారు. నవాబ్ లోహారుకి గారి రెండు అంతస్తుల మేడలో నివాసం ఉన్నారు. సయ్యద్ నజీర్ హుస్సేన్ దిల్లి మరియు శంషుల్ ఉలమా మౌల్వీ అబ్దుల్ హఖ్ గార్లకు మసీహ్ మరణంపై వ్రాతపూర్వక పోటికి ఆహ్వానించారు. మౌల్వీ అబ్దుల్ హఖ్ గారు వినమ్ర పూర్వకముగా తప్పుకున్నారు. కాని మౌల్వీ నజీర్ హుస్సేన్ గారు మాత్రం మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ ప్రేరణల వలన వాగ్వివాదానికి సిద్ధమైనారు. ఆ తరువాత మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ మరియు వారి మిత్రులు చేసిన అలజడులు, అల్లరులను దేవుని సింహం ఏ విధముగా దిల్లి జామిఅ మస్జిద్‌లో మౌల్వీ నజీర్ హుస్సేన్‌ను ఎదుర్కొన్నారు అనే అంశం అహ్మదియ్య చరిత్రలో ఒక తెరిచిన పుస్తకం. మౌల్వీ నజీర్ హుస్సేన్ ఏదో విధముగా ఆ వాగ్వివాదపు చెడు రసాన్ని త్రాగకుండా తప్పించుకున్నాడు గాని మౌల్వీ ముహమ్మద్ బషీర్ గారు మాత్రం వాగ్వివాదం కొరకు సిద్ధపడ్డాడు. అక్టోబర్ 23, 1891 నాడు వాగ్వివాదం ప్రారంభమైనది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్వివాదంను ప్రారంభించడానికి ముందు తమ వాగ్దానంను గూర్చి మౌల్వీ ముహమ్మద్ బషీర్ గారికి మరియు వారి మిత్రులకు ఒక ఉపన్యాస రూపంలో ఎంతో వివరముగా తెలియజేశారు. హుజూర్ (అ) తమ ఉపన్యాసంను కొనసాగిస్తుండగానే మౌల్వీ ముహమ్మద్ బషీర్ గారు ఉపన్యాసం మధ్యలోనే " మీరు అనుమతి ఇచ్చినచో ఒక మూలకు కూర్చొని నేను ఇందుకు సమాధానంను వ్రాసుకుంటాను" అని అడిగినాడు. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా మంచిది అని అనుమతి నిచ్చారు. అప్పుడు మౌల్వీ గారు ఒక మూలకు కూర్చొని ఇంటి నుండి తీసుకొని వచ్చిన వ్యాసాన్ని చూసి వ్రాయడం ప్రారంభించాడు. వాస్తవానికి ఇందుకు నిబంధన ఏమిటనగా, ఎవరు కూడ తమ గత వ్యాసాన్ని మరల వ్రాయకూడదు. జల్సా ప్రాంగణంలోనే వాగ్వివాదం జరుగుతుండగా వ్రాసుకోవాలని నిర్ణయించారు. అతడు అలా చూసి వ్రాస్తున్నందున మౌల్వీ అబ్దుల్ కరీం గారు ఇది నిబంధనలకు విరుద్ధము అని పేర్కొన్నారు. పీర్ సిరాజుల్ హఖ్ నుఅమాన్ గారు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్‌తో మీరు

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 18 JUL 2024 Issue No 29

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

అనుమతి ఇచ్చినచో మౌల్వీ సాహెబ్‌తో మీరు ఇంటి నుండి వ్రాసుకొచ్చిన దానినే ఇవ్వండి అని అడుగుతాను, అందుకు మనం త్వరగా సమాధానం ఇవ్వవచ్చును అని విన్నవించు కున్నారు. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా అయిష్టముగా అనుమతిని ఇచ్చారు. అందుకు మౌల్వీ సిరాజుల్ హఖ్ గారు నిలబడి మౌల్వీ బషీర్ గారితో మౌల్వీ సాహెబ్ మీరు వ్రాసుకొచ్చిన వ్యాసాన్నే ఇవ్వండి, దానిని మరల చూసి వ్రాయవలసిన అవసరం లేదు, ఫలితముగా త్వరగా మీ వ్యాసానికి సమాధానం ఇవ్వబడును అని అన్నారు. మౌల్వీ గారు ఆ మాటలు వినగానే ఆందోళన చెంది లేదు లేదు నేను ఇంటి నుండి వ్రాసుక రాలేదు, కేవలం కొన్ని ముఖ్య విషయాలను సూచన ప్రాయంగా వ్రాసుకొచ్చాను, వాటినే వివరముగా వ్రాస్తున్నాను అని సమాధానం ఇచ్చాడు. వాస్తవానికి వారు ఒక్కొక్క పదాన్ని ఉన్నది ఉన్నట్లుగా చూసి వ్రాస్తున్నారు. అందుకు సమాధానంగా పీర్ గారు ఏదో చెప్పాలని భావించారు. కాని హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని అడ్డుకున్నారు. ఆపై హుజూర్ (అ) మున్షి జఫర్ అహ్మద్ గారితో ఒకవేళ మౌల్వీ గారు వ్యాసాన్ని ఇచ్చినచో నా వద్దకు పంపగలరు అని ఆదేశించి, పై అంతస్తులోకి వెళ్ళిపోయారు. మౌల్వీ గారు వ్యాసంను ఇవ్వగా ఆ వ్యాసాన్ని తీసుకొని మున్షి గారు హుజూర్ (అ) వద్దకు చేరుకున్నారు. హుజూర్ (అ) ఆ వ్యాసాన్ని మొదటి పుట నుండి చివరి పుట వరకు త్వరత్వరగా పరిశీలన దృష్టితో చూశారు. ఆపై సమాధానం వ్రాయడం ప్రారంభించారు. వ్యాసానికి చెందిన రెండు పుటలు సిద్దము కాగానే హుజూర్ (అ) హజ్రత్ మున్షి గారికి క్రింద చూసి వ్రాయమని ఆదేశించారు. ఒక్కొక్క పుటను జాగ్రతగా మౌల్వీ అబ్దుల్ కరీం గారు మరియు మౌల్వీ అబ్దుల్ ఖుద్దూస్ గారు చూసి వ్రాయడం ప్రారంభించారు. మున్షి గారు క్రమక్రమముగా ఒక్కొక్క పుటను తీసుకవచ్చేవారు, ఈ ఇరువురు వాటిని వ్రాసేవారు. హజ్రత్ అఖ్దస్ (అ) ఎంత వేగంగా వ్రాస్తున్నారు అనగా అబ్దుల్ ఖుద్దూస్ గారు స్వయముగా కూడ ఒక లేఖకుడే అయినను వారు కూడ ఆశ్చపోయారు. ఆ ఆశ్చర్యంతో హుజూర్ (అ) గారి వ్రాత ప్రతులను తమ చేతి వ్రేళ్ళతో సిరాను అంటి చూడసాగారు. ఇది ఇంతకు ముందు వ్రాసిన వ్యాసమేనా అని పరిశీలనతో చూడసాగారు. ఆ దృశ్యాన్ని చూస్తూ ఒకవేళ ఇలా ప్రశ్న కన్న ముందే సమాధానం వ్రాసినచో ఇదొక గొప్ప అద్భుతముగా నిలుస్తుందని మున్షి జఫర్ గారు తెల్పినారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆశ్చర్యకరమైన రచనల శక్తిని చూసి మౌల్వీ ముహమ్మద్ బషీర్ గారు ఒకవేళ మీరు అనుమతి ఇచ్చినచో నేను రేపు మా ఇంటి నుండే వ్రాసుకొని వస్తాను అని విన్నవించుకున్నారు. హుజూర్ (అ) క్షణం అలస్యం చేయకుండా అనుమతిని ఇచ్చారు. అలా మౌల్వీ సాహెబ్ గారు వాగ్వివాదనం పూర్తి అయ్యేంత వరకు హుజూర్ అన్వర్ తో అనుమతి తీసుకొని తమ ఇంటి నుండే వ్యాసాన్ని వ్రాసుకొని వచ్చేవారు. ఎన్నడు కూడ ఎదురెదురుగా కూర్చొని వ్రాయలేదు. ఆ వాగ్వి వాధములను అల్ హఖ్ దిహిలి పేరుతో ప్రచురించడం జరిగింది. (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 421-432).

ఒకే రాత్రి అరబీ భాషలో నలువై వేల పదాలను నేర్పించడం జరిగింది: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1893వ సంవత్సరములో ఆయినా కమాలాతే ఇస్లాం అనే పుస్తకాన్ని రచించారు. ఆ పుస్తకములో అనేక నూతన అంశాలను అనగా అర్పించు స్థానం, జీవితం, కలుసుకోవడం, పరిశుద్ద ఆత్మ కలయిక, దేవదూతలు, జిన్నాతుల ఉనికి నిదర్శనం కోసం నూతన కోణంలో వివరించారు. జనవరి 1893లో ఈ పుస్తకం ఉర్ధూలో ఈ పుస్తక రచన పూర్తి కాగానే మౌలాన అబ్దుల్ కరీం సియాల్కొట్ ఒక సమావేశంలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఇలా విన్నవించుకున్నారు: ఈ పుస్తకంతో పాటు ముసల్మాను విజ్ఞానవంతులకు, ఆస్థాన పండితులకు సత్యనిదర్శనం కోసం ఒక లేఖ వ్రాసినచో బాగుంటుంది. హుజూర్ కు ఈ సలహా చాలా నచ్చింది. ఆ లేఖను హుజూర్ (అ) ఉర్ధూ భాషలో వ్రాయాలని భావించారు. కాని రాత్రి వేళ హుజూర్ (అ)కు ఆ లేఖను అరబీ భాషలో వ్రాయాలని కొన్ని సూచనలతో కూడిన దైవ సంకేతాలు అందినాయి. ఈ విషయమై హుజూర్ (అ) అల్లాహ్ తాలాతో దుఆ చేయగా, రాత్రికి రాత్రియే 40వేల అరబి మూల పదాలు నేర్పించబడ్డాయి. ఈ క్రమంలోనే హుజూర్ (అ) ఆ దైవవాణి శక్తితో "అత్తబ్లీఘ్" పేరుతో సులవైనా, అనర్గాళమైన అరబి భాషలో ఒక లేఖను వ్రాసారు. ఆ లేఖలో హుజూర్ (అ) భారతదేశం, అరబ్, ఈరాన్, తుర్కి, మిసర్, మరియు ఇతర అనేక దేశాల పీరులకు, ఆస్థాన పండితులకు, దైవజనులకు, సూఫీలకు, సాధులు సంతుల వరకు దైవ సందేశమును అందించారు. "అత్తబ్లీఘ్" తరువాత అరబీభాషలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు అనేక అసాధారణమైన రచనలను చేశారు. ఆయా రచనలను చూసి అరబ్‌లు మరియు అరబేతరులు కూడ ఆశ్చర్యమును వ్యక్తపరిచారు. "అత్తబ్లిఘ్" ను గూర్చి అరబ్ ఫాజిల్ "ఈ పుస్తకాన్ని చదువుతున్నప్పుడు నా మనస్సు ఏదో తెలియని మధురానుభూతిని పొందినది, పైగా నా తలపై నడుచుకుంటైనా ఖాదియాన్‌కు చేరుకోవాలనే ఆకాంక్ష కల్గింది" అన్నారు. తరాబ్లిస్‌కు చెందిన ఒక ప్రముఖ ధార్మికవేత్త సయ్యద్ ముహమ్మద్ సయీద్ షామిగారు ఈ పుస్తకాన్ని చదువడంతోనే నిర్మొహమాటంగా "దేవుని ప్రమాణం! ఇలాంటి వాక్యాలు అరబ్‌లు కూడ వ్రాయలేరు" అని అన్నారు. చివరికి వారు ఈ అంశంతోనే ప్రభావితులై అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపేవారు: మేము రచించిన అరబి రచనలు అన్నియు ఒక విధముగా దైవవాణి రూపంను అనుసరించినవే. ఎందుకనగా అన్నియు దేవుని ప్రత్యేక సహాయ సహకారములతో లిఖించబడ్డాయి. మరల ఇలా తెలిపారు: కొన్ని సందర్భాలలో కొన్ని పదాలను, కొన్ని వాక్యాలను వ్రాస్తూపోయాను, కాని నిజానికి వాటి అర్ధం కూడ నాకు సరిగా తెలియదు. ఆ తరువాత నిఘంటవును చూడగా అప్పుడు వాటి అర్ధాలు తెలిసేవి.

ఈ పుస్తకాల అధ్భుతాన్ని చూసి వ్యతిరేక పండితులకు ఈ పుస్తకాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు రచించారు అని తెలుపగా నమ్మటకు సిద్ధముగా లేకుండేవారు. పైగా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలాంటి రచనల కోసం తప్పకుండా చాలా అనుభవం గల పండితులను తమ వద్ద దాచిపెట్టుకున్నారని ఆరోపణలు చేసేవారు. ఈ క్రమంలోనే ఒక మౌల్వీగారు ఆ దాచి పెట్టబడిన పండితులను బయటికి తీసుకరావడం కోసం ఖాదియాన్‌కు చేరుకున్నారు. రాత్రి వేళ మస్జిద్ ముబారక్‌కు చేరుకున్నారు. ఆ రోజులలో మున్షి జఫర్ అహ్మద్ కపూర్తల గారు మస్జిద్ ముబారక్ ప్రక్కన ఉన్నటు వంటి గదిలో నివాసం ఉండేవారు. మౌల్వీ సాహెబ్ మున్షి గారిని ఇలా ప్రశ్నించారు: మిర్జా గారు రచించిన అరబిరచనలను చూసినచో వారిని మించిన గొప్ప రచయిత మరొకరు లేరని అనిపిస్తుంది. ఇందుకోసం మిర్జా గారు ఎవరినైన సహాయకులుగా నియమించుకొని వ్రాస్తున్నారా? రాత్రి వేళలలోనే వారు మిర్జా గారికి సహాయం చేయుటకు వారి చుట్టు ప్రక్కల ఉండవచ్చును కదా? అని ప్రశ్నించారు. అందుకు మున్షి గారు మౌల్వీ ముహమ్మద్ చిరాఘ్ గారు, మరియు మౌల్వీ ముఅయ్యిన్ గారు ఇరువురు తప్పకుండా మిర్జా సాహెబ్ గారి వద్ద ఉంటారు. బహుశా వీరే రాత్రివేళ మిర్జా గారికి సహాయ సహకారములను అందిస్తున్నారు కావచ్చును? అని సందేహాన్ని వ్యక్తపరిచారు. హజ్రత్ అఖ్దస్‌కు ఈ మాటలు వినబడ్డాయి. అందుకని హుజూర్ (అ) నవ్వుకున్నారు. ఎందుకనగా మౌల్వీ ముహమ్మద్ చిరాఘ్ గారు మరియు మౌల్వీ ముఅయినొద్దీన్ గారు ఇరువురు నిరక్షరాసులు, హుజూర్ (అ) గారి వద్ద సేవకులుగా పని చేస్తున్నారు. ఆ తరువాత మౌల్వీ గారు లేచి అక్కడి నుండి వెళ్ళిపోయారు. మరుసటి రోజు హుజూర్ (అ) అసర్ నమాజ్ తరువాత అలవాటు ప్రకారంగా మస్జిద్‌లోనే కూర్చొని ఉన్నారు, ఆ సమయంలో మౌల్వీ సాహెబ్ గారు కూడ అక్కడే కూర్చొని ఉన్నారు. హుజూర్ (అ) మున్షి గారిని చూస్తూ నవ్వసాగారు. ఆపై రాత్రి వచ్చిన ఆ ధార్మిక పండితుడినికి ఆ సేవకులను చూపించవచ్చును కదా! అని అన్నారు. ఆపై హుజూర్ (అ) రాత్రి జరిగిన ఘటనను మౌల్వీ అబ్దుల్ కరీం గారికి కూడ వినిపించారు. వారు కూడ నవ్వకోసాగారు. హజ్రత్ మున్షి గారు ముహమ్మద్ చిరాఘ్ మరియు ముఅయినొద్దీన్ గార్లను పిలిపించి ఆ మౌల్వీ ముందు నిలబెట్టారు. ఆ మౌల్వీ గారు ఆ ఇరువురు ధార్మిక సహాయకులను చూసి మౌనంగా వెళ్ళిపోయారు. ఆపై ఒక పెద్ద పళ్ళెంలో తీపి పదార్ధాములను తీసుకవచ్చి తమ సహచరులైన 12 మందితో కలిసి హుజూర్ (అ) శుభప్రదమైన చేతిపై బైఅత్ చేశారు. (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 472 - 475).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz